
TGTEL/25/A3750
... నిజమే ...
# నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.



ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 34 ప్రింటర్ : గుండూర్ శ్యామ్ . ఆదివారం 21 డిసెంబర్ 2025 వెల 4:00

## అజ్మీర్ ఉర్సు కు రాష్ట్ర ప్రభుత్వం తరపున చాదర్ సమర్పణ




హైదరాబాద్, డిసెంబర్ 20 (నిజాయితి) : హజ్రత్ ఖ్వాజా మొయినుద్దీన్ చిష్తి 814వ ఉర్సును పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్‌ను సమర్పించారు. అజ్మీర్ షరీఫ్ దర్గా ఆధ్యాత్మికత, సామాజిక సామరస్యం, ప్రేమ, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన చాదర్ సమర్పణ కార్యక్రమంలో మంత్రులు మహమ్మద్ అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎంపీ పోరిక బలరాం నాయక్, పలువురు ఎమ్మెల్యే లు పాల్గొన్నారు. తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ వైస్ చైర్మన్ ఫహీమ్ ఖురేషీ, తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ అఫ్జల్ ఖాద్రీ పాషా బియాబని, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్‌తో పాటు ఇతర ముస్లిం మైనారిటీ నేతలు హాజరయ్యారు.

## యూపీలో పట్టుబడిన చోరీ నిందితులు...

▶ ఇటీవల కల్వకుర్తి పట్టణంలో భారీ చోరీని ఛేదించిన పోలీసులు . ▶ నిందితులు ఉత్తర ప్రదేశ్ ప్రాంత వాసులుగా గుర్తింపు. ▶ మీడియాతో కల్వకుర్తి సీఐ నాగార్జున.





కల్వకుర్తి డిసెంబర్ 20(నిజాయితి) : కల్వకుర్తి పట్టణంలో ఈనెల 8న వెలుగులోకి వచ్చిన భారీచోరీకి సంబంధించిన దొంగలను ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో గుర్తించి అందులో ఒకరిని అరెస్టు చేసినట్లు కల్వకుర్తి సీఐ శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. కల్వకుర్తి పట్టణంలో విద్యానగర్ కాలనీలో నివాసం ఉంటున్న పురోహితుడు శ్రీనివాస శర్మ ఇంట్లో జరిగిన భారీ చోరీ నిందితులు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారని అందులో ఏ1గా సమయుద్దిన్, ఏ2గా శంషు, ఏ3గా మహమ్మద్ ఉస్మాన్ ఉన్నారని, నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పర్యవేక్షణలో ప్రత్యేకి బృందం ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లి అక్కడి పోలీసుల సహకారంతో నిందితులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. ముగ్గురు నిందితుల్లో ఏ1గా ఉన్న వ్యక్తి మరణించాడని, ఏ2గా వ్యక్తి పారిపోయాడని, ఏ3గా ఉన్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆయన వివరించారు. %ూ%3 వ్యక్తి నుంచి రూ.3,02,400/- 254 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నమని పేర్కొన్నారు. పట్టుకున్న నిందితుని కల్వకుర్తి కోర్టు ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు సిఐ వివరించారు.

## నల్లమల్ల అడవుల విశిష్టతలపై జ్ఞానేష్ కుమార్ ఆరా

### జాతీయ ఎన్నికల ప్రధాన అధికారికి అమ్రాబాద్ రిజర్వ్ ఫారెస్ట్ జ్ఞాపికను అందజేసిన నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత సంతోష్



అచ్చంపేట, డిసెంబర్ 20 (నిజాయితి) : నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ నల్లమల్ల అడవుల్లో ఉన్న అపారమైన సహజ వనరులు, జలపాతాలు, వన్యమృగ సంపద, శైవ క్షేత్రాలు, చారిత్రక కట్టడాలు, ఎకో టూరిజం అవకాశాలపై జాతీయ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌ను సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. శనివారం కుటుంబ సమేతంగా శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్న జ్ఞానేష్ కుమార్, శ్రీశైలం నుంచి హైదరాబాద్ తిరుగు ప్రయాణంలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూరు లోని తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్‌లో కాసేపు విరామం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలోని సహజ అటవీ సంపదపై స్థానిక అధికారులతో చర్చించారు.

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌తో పాటు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర పాల్గొన్నారు. నల్లమల్ల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న వన్యప్రాణులు, అడవుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు, జీవ వైవిధ్య పరిరక్షణ కార్యక్రమాలు, అటవీ ప్రాంతాల్లో ఎకో టూరిజం అభివృద్ధి ప్రణాళికలపై అధికారులు జాతీయ ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు. జిల్లాలో బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతున్న ఓటర్ల నమోదు ప్రక్రియ, ఓటరు జాబితాల శుద్ధి, ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న ముందస్తు ఏర్పాట్లపై కూడా కలెక్టర్ వివరించారు. పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. నల్లమల్ల అమ్రాబాద్ ఎకో ఫారెస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రత్యేక జ్ఞాపికను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జాతీయ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ, నల్లమల్ల అటవీ ప్రాంతాల సహజ అందం, జీవ వైవిధ్యం, పర్యాటక అవకాశాలు తనను ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ పర్యటన తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని పేర్కొంటూ, సమన్వయంతో పని చేస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో పాటు అటవీ శాఖ అధికారులను ఆయన అభినందించారు.

## మ వల్లే సగం సీట్లు కోల్పోయాం



**18 మంది ఎంఎల్ఎలపై సిఎం రేవంత్ ఆగ్రహం గెలుపు గుర్రాలను కాదని సర్పంచ్ అభ్యర్థులుగా బంధుమిత్రులను బరిలోకి దింపుతారా? రెబెల్స్‌ను బుజ్జగించడంలో విఫలమయ్యారు జిల్లా మంత్రులు, ఇన్‌చార్జ్ మంత్రులను ఎందుకు సంప్రదించలేదు? భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతమైతే ఊరుకునేది లేదు.. ముఖ్యమంత్రి హెచ్చరిక నల్లగొండ, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాల్లోని ఎంఎల్ఎలపై సిఎం సహా పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ అసహనం**

హైదరాబాద్, డిసెంబర్ 19 (నిజాయితి) : మీ నిర్వాకం వల్లే సగం సీట్లు కోల్పోయాం.. లేకపోతే వందకు తొంబై శాతం గ్రామ పంచాయతీ సీట్లను కైవసం చేసుకునేవాళ్ళం.. సర్పంచ్‌లుగా బంధు, మిత్రులను పోటీకి దించుతారా?.. తిరుగుబాటు అభ్యర్థులను బుజ్జగించి పోటీ నుంచి విరమింపజేయడంలో విఫలమయ్యారు.. ఇలాంటివి భవిష్యత్తులో పునరావృత్తమైతే ఊరుకోను" అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి 18 మంది ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో, పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్‌తో పంచాయతీ ఎన్నికల ఫలితాలపై టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.

ఈ కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గాల వారీగా ఫలితాల చిట్టాను దగ్గర పెట్టుకుని యాభై శాతానికి తక్కువ స్థానాల్లో కాంగ్రెస్ గెలుపొందిన ఎమ్మెల్యేల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కువగా నల్లగొండ,

వివరాలు 2లో

## రోడ్డు భద్రత సామాజిక బాధ్యత

### జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



నాగర్‌కర్నూల్, డిసెంబర్ 20 (నిజాయితి) : శనివారం రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అని రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, రవాణా, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ ఏడీజీ మహేష్ ఎం భగవత్, జాతీయ రహదారుల, ఆర్టీసీ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖా అధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్ , అదనపు కలెక్టర్ పి అమరేందర్, ఆర్టిఏ నెంబర్ ఏ గోపాల్ రెడ్డి, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, ఇతర అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేవారని, గత ఏడాది నుంచి మాసోత్సవాలు చేపడుతున్నామని తెలిపారు.

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.... జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లాలోని రహదారి భద్రత, రోడ్డు ప్రమాదాలు నివారించడానికి రోడ్ సేఫ్టీ మాసంలో విద్యార్థులను , ఉద్యోగులను, వివిధ సంస్థలను భాగస్వామ్యం చేసేలా వారికి అవగాహన సదస్సు, కార్యక్రమం నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు మూడు శాఖలతో కార్యాచరణ ప్రణాళికలను రూపొందించినట్లు తెలిపారు. ముఖ్యంగా రోడ్ల మరమ్మతులకు ఇంజనీరింగ్ శాఖ, అవగాహనకు విద్యార్థి స్థాయి నుండి విద్యార్థులకు అవగాహన కల్పించేలా విద్యా శాఖ, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు మొదటి గంటలోపు తీసుకోవలసిన జాగ్రత్తలతో ప్రథమ చికిత్స అందేలా చర్యలు తీసుకునేలా వైద్యారోగ్య శాఖతో ప్రత్యేక కార్యాచరణను రూపొందించినట్లు కలెక్టర్ వివరించారు. అదేవిధంగా జిల్లాల్లో 18 బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని పోలీసు ఇతర శాఖలతో తనిఖీ చేసి బ్లాక్ స్పాట్లను తనిఖీ ప్రమాద రహితంగా రోడ్ల జాగ్రత్తలు తీసుకుంటామని, వాటి పరిష్కారానికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని, రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ కి తెలిపారు.

జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ.... జిల్లాలో ఇతర శాఖలతో సమిష్టిగా పనిచేసే ప్రమాదాలను నివారించేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఈ సందర్భంగా వివరించారు.

## ఈగల్ టీమ్ దాడులు.. ఆరుగురి అరెస్టు గంజాయి, కొకైన్, ఎండిఎంఎ స్వాధీనం

హైదరాబాద్, డిసెంబర్ 20 (నిజాయితి) : తెలంగాణలో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఆరుగురు డ్రగ్ పెడ్లర్లను ఈగల్ టీమ్ పోలీసులు అరెస్టు చేశారు. హైదరా బాద్, సైబరాబాద్, వరంగల్ అంతటా ఈగల్ టీమ్, పోలీసు శాఖతో కలిసి నిర్వహించిన వివిధ దాడులలో ఆరుగురు డ్రగ్ పెడ్లర్లను అరెస్టు చేశారు. నిందితుల నుండి మొత్తం 330 గ్రాముల గంజాయి, 43 గ్రాముల కొకైన్, 11.5 గ్రాముల ఎండిఎంఎ, ఒక కారు, ఒక మోటార్ సైకిల్, ఐదు మొబైల్ ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొదటి కేసులో ఈగల్‌కు చెందిన వరంగల్ నార్కోటిక్స్ పోలీసులు, వరంగల్ పోలీసులతో కలిసి హుజురాబాద్‌లోని రంగాపూర్‌కు చెందిన రెడ్డబోయిన కార్తీక్ (25) అనే వెల్డర్, రెడ్డబోయిన రాజేష్ (18) అనే రైతు అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు.

పోలీసులు వారి నుండి 50 గ్రాముల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు మరియు ఒక



మోటార్ సైకిల్‌ను స్వాధీ నం చేసుకున్నారు. విచారణలో, కార్తీక్ హన్మకొండకు చెందిన ఎండీ ఫర్దీన్ అనే వ్యక్తి నుండి గంజాయిని సేకరిస్తున్నట్లు వెల్లడించాడు. ఈ సమా చారం ఆధారంగా, పోలీసులు హన్మకొండలోని రెడ్డి కాలనీలో సోదాలు నిర్వహించి, కార్ కిట్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎండీ ఫర్దీన్ (21) ను అరెస్టు చేసి, 30 గ్రాముల గంజాయి, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. కార్తీక్, రాజేష్‌లను హుజురాబాద్ పోలీసులకు అప్ప గించ గా, ఎండీ ఫర్దీన్‌ను తదుపరి చట్టపరమైన చర్యల కోసం హన్మకొండ పోలీసులకు అప్పగించారు.

వరంగల్‌లో గంజాయి సప్లై చేస్తున్న ముగ్గురితో పాటుగా, మియాపూర్ పోలీసుస్టేషన్ పరిధిలో 250 గ్రాముల గంజాయితో ఒకరు, మసాబ్ ట్యాంకులో డ్రగ్స్‌తో ఇద్దరు పట్టు బడ్డారు. నిందితు లు ఎపి, తెలంగాణ మధ్య అంతరాష్ట్ర గంజాయి సరఫరాదారులుగా ఈగల్ టీమ్ గుర్తించింది. కాగా నగరంలో న్యూ ఇయర్ వేడుకల్లో ఏటా పెద్ద ఎత్తున డ్రగ్స్ పట్టుబడుతుంటాయి. ఏడాది పొడవునా జరిగే మత్తు పదార్థాల వ్యాపారంలో 8090 శాతం డిసెంబర్ జనవరి మధ్య అవుతుం దని అంచనా. ఈ క్రమంలో ఈగల్ టీమ్ మెరుపు దాడులు నిర్వహిస్తోంది. దీంతో డ్రగ్స్ పెడ్లర్లు తీవ్రస్థాయిలో ఆందోళన చెందుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 20 (నిజాయితి) : రోడ్డు ప్రమాదంలో ఓ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన నాగర్‌కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండల పరిధిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకున్నది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దకొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎత్తపు ఆంజనేయులు (33) విధులను ముగించుకొని శక్రవారం రాత్రి తన స్వగ్రామమైన రేవల్లి మండలం శానాయిపల్లి గ్రామానికి బైకుపై బయలుదేరాడు. 167 నెంబరు జాతీయ రహదారిపై వావిళ్లబాయి సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. అది గమనించిన స్థానికులు నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. తమ తోటి కానిస్టేబుల్ ఆకస్మికంగా రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు విడువ డాన్ని పోలీసు సిబ్బంది జీర్ణించుకోలేక పోతున్నారు. మృతుని భార్య మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి.సతీష్ తెలిపారు. రెండు నెలల క్రితం పెద్దకొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న వెంకటస్వామి కూడా ఇదే రోడ్డులో జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. వరుస ప్రమా దాలపై పోలీసులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



### అధికార లాంఛనాలతో అంతిమయాత్ర

మృతి చెందిన కానిస్టేబుల్ ఆంజనేయులు అంతిమ యాత్రను శనివారం పోలీసులు అధికార లాంఛనాలతో నిర్వహించారు. శానా యిపల్లి గ్రామంలోని వారి ఇంటి దగ్గర జరిగిన అంత్యక్రియల్లో నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మ వల్లే సగం సీట్లు కోల్పోయాం

(మొదటి పేజీ తరువాయి)

వరంగల్, మహబూబ్ నగర్ జిల్లాల్లోని పార్టీ ఎమ్మెల్యేలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిసింది. ఎమ్మెల్యేలపై ఎంతో నమ్మకం పెట్టుకుంటే, పుట్టి ముంచారని ఆయన అన్నారు. పార్టీ అభ్యర్థులు నిలబడిన తర్వాత అక్కడే తిరుగుబాటు (రెబెల్స్) అభ్యర్థులు పోటీ చేస్తే మన ఎమ్మెల్యేలు నిలువరించలేకపోయారని ఆయన ఆగ్రహంగా అన్నారని తెలిసింది. కొంత మంది ఎమ్మెల్యేలు పట్టుబట్టి బంధు, మిత్రులను పోటీకి దించడంతో, వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు అభ్యర్థులు పోటీ చేశారని అందుకే భారీ నష్టం వాటిల్లిందన్నారు.

అంతేకాకుండా రెబెల్స్‌ను పోటీ నుంచి ఎందుకు తప్పించలేకపోయారని ఆయన ప్రశ్నించారు. వారిని వద్దని ఎందుకు వారించలేకపోయారు?, వారిని పోటీ నుంచి తప్పించే విషయంలో జిల్లా మంత్రికో, ఇన్‌ఛార్జి మంత్రికో చెప్పి వారిని పోటీ నుంచి తప్పించేందుకు ఎమ్మెల్యేలు చేసిన ప్రయత్నం ఏమిటో తనకు తెలియజేయాల్సిందిగా ఆ ఎమ్మెల్యేలకు చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహేష్ కుమార్ గౌడ్‌తో అన్నట్లు తెలిసింది. బరిలో నుంచి తిరుగుబాటు అభ్యర్థులను తప్పించి ఉంటే మరో ఇరవై, ముప్పై శాతం సీట్లు పెరిగేవని ఆయన అన్నట్లు సమాచారం. ఏదైనా ఎమ్మెల్యేల నిర్వాకం వల్ల పార్టీకి నష్టం వాటిల్లిందని ఆయన కోపంగా అన్నారని పార్టీ వర్గాల సమాచారం. మున్ముందు జాగ్రత్తగా ఉండాలని, పునరావృతమైతే తాను ఊరుకోనని చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నట్లు తెలిసింది.

ఎమ్మెల్యేలకు పిసిసి చీఫ్ ఫోన్

పట్టున్న చోట కోల్పోయాం..

ఇదిలాఉండగా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆ ఎమ్మెల్యేలకు స్వయంగా ఫోన్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తం చేసిన ఆగ్రహం గురించి చెప్పారు. అంతేకాకుండా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా అసహనం వ్యక్తం చేశారని తెలిపారు. పార్టీకి మంచి పట్టు ఉన్న చోట్ల తిరుగుబాటు అభ్యర్థుల వల్ల అనేక స్థానాలు కోల్పోయామన్నారు. ఫలితంగా అరవై శాతం సీట్ల వద్దే నిలిచిపోయామని, లేకపోతే తొంబై శాతం సర్పంచ్ స్థానాల్లో విజయం సాధించి ఉండేవారిమని ఆయన అన్నారు. 31 జిల్లాల్లో 12,733 స్థానాలకు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ 7,010 స్థానాలను కైవసం చేసుకుందన్నారు. బిఆర్ఎస్ 3,502 గెలుపొందగా, బిజెపి 688 సర్పంచ్ స్థానాలను గెలుపొందినట్లు ఆయన చెప్పారు. తిరుగుబాటు అభ్యర్థుల వల్ల ఇండిపెండెంట్లకు, ఇతర పార్టీలకు లాభం అయినట్లు స్పష్టంగా లెక్కలు చెబుతున్నాయని ఆయన చెప్పారు. ముఖ్యంగా నల్లగొండ, వరంగల్, మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన కొంత మంది ఎమ్మెల్యేలకు క్లాస్ తీసుకున్నారని సమాచారం. తిరుగుబాటు అభ్యర్థులను సమన్వయపరచుకోవడంలో కొంత మంది ఎమ్మెల్యేలు విఫలమయ్యారని మీనాక్షి నటరాజన్ అసహనం వ్యక్తం చేశారని మహేష్ కుమార్ గౌడ్ వారికి గట్టిగా చెప్పారు. భవిష్యత్తులో జాగ్రత్తగా ఉండాలని, ఇప్పుడు గ్రామ పంచాయతీలో బలంగా ఉంటేనే రాబోయే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో విజయానికి సులభం అవుతుందన్న విషయాన్ని గమనించాలని సూచించారు. త్వరలో జరగబోయే ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికలప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని లేకపోతే పార్టీకి భారీ నష్టం వాటిల్లుతుందని ఆయన హెచ్చరించారు. ఫలితంగా పార్టీకి నష్టం వాటిల్లుతుందని, అంతేకాకుండా పార్టీ అధిష్టానం నుంచి కూడా చివాట్లు తినాల్సి వస్తుందన్న విషయాన్ని మరిచిపోరాదని మీనాక్షి మీకు చెప్పమన్నారని మహేష్ కుమార్ గౌడ్ గట్టిగా చెప్పారని పార్టీ వర్గాల సమాచారం.


# రాష్ట్ర గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి, డిసెంబర్ 19 (నిజాయితీ) :** రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ నెల 23వ తేదీనవనపర్తి జిల్లా పర్యటనకు వస్తున్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 23వ తేదీన గవర్నర్ పర్యటనకు సంబంధించి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన 3.30 గంటలకు రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటనకు విచ్చేస్తున్నట్లు తెలిపారు. గవర్నర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో ముఖాముఖీలో పాల్గొంటారని, అలాంటి వారిని గుర్తించి అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. కార్యక్రమానికి జిల్లాలోని ప్రముఖులను ఆహ్వానించాలని ఆర్డీవోకు సూచించారు. ప్రొటోకాల్, బందోబస్తు, స్టాళ్ల సందర్శన, డయాస్, సౌండ్ సిస్టం, కరెంట్ సరఫరా తదితరవి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశించారు. జిల్లా ప్రొఫైల్ తో పాటు వివిధ రంగాల్లో జిల్లా సాధించిన అభివృద్ధి గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిఆర్డిఓ ఉమాదేవి, డీఎంహెచ్వో సాయినాథ్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ పార్లమెంట్‌లో గ్రామ పంచాయతీల్లో భారీగా పుంజుకున్న భారతీయ జనతా పార్టీ



ఇద్దరు ఎమ్మెల్యేల సోంతూర్లలో కాంగ్రెస్‌ను ఓడించి ఘన విజయం సాధించిన బీజేపీ.
సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌లో సైతం పలు గ్రామాలు బీజేపీ కైవసం.
గతంతో పోల్చితే భారీగా పెరిగిన బీజేపీ గ్రాఫ్.
ప్రతి గ్రామానికి విస్తరించిన బీజేపీ.
పదేళ్లు బిఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్ పార్టీల పాలనను కాదని బీజేపీకి ప్రజలు మద్దతు.
ఉమ్మడి పాలమూరులో బలోపేతమౌతున్న బీజేపీ.
గతంతో పోల్చితే భారీగా పెరిగిన బీజేపీ గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలు.
ఇరవై పైగా స్థానాలలో స్వల్ప ఓట్ల తేడాతో.. రెండో స్థానంలో నిలిచిన బీజేపీ.
పలు చోట్ల బీజేపీ మద్దతుతో గెలిచిన స్వతంత్ర అభ్యర్థులు.
ప్రజలు బీజేపీని ప్రత్యామ్నాయ శక్తిగా భావిస్తున్నారు.
భారతీయ జనతా పార్టీకి రోజురోజుకి పెరుగుతున్న ప్రజాదరణ.

**మహబూబ్ నగర్, డిసెంబర్ 19 (నిజాయితీ):** మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అనేక గ్రామ పంచాయితీలలో బీజేపీ విజయం సాధించడం అందులోనూ జడ్చర్ల, నారాయణపేట అసెంబ్లీ నియోజక వర్గాలకు ప్రతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేల సొంత గ్రామాల్లో బీజేపీకి ప్రజలు పట్టం కట్టారు. సీఎం సొంత నియోజకవర్గంలో సైతం బీజేపీ పలు గ్రామాల్లో గెలుపొందడం జరిగింది.

ప్రజలు బీజేపీని ప్రత్యా మ్నాయంగా స్వాగతిస్తున్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల తాయిలాలకు, డబ్బు ప్రలోభాలకు తలొగ్గకుండా స్వచ్ఛందంగా బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించారు.

బీజేపీ బలపరిచిన అభ్యర్థులకు పోలైన ఓట్ల శాతం రికార్డు స్థాయిలో పెరిగింది.భాజపాకు గ్రామాల్లో మంచి ఆదరణ వచ్చింది.

2028 ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం. గ్రామాల అభివృద్ధి కేవలం కేంద్ర బీజేపీ సర్కార్ తోనే సాధ్యమని ప్రజలు నమ్మి.. భారతీయ జనతా పార్టీ పక్షాన ప్రజలు నిలుస్తున్నారు. రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ గ్రామాలకు రూపాయి నిధులు ఇవ్వలేదు. గత ప్రభుత్వం సర్పంచ్ లకు పెండింగ్ బకాయిలు చెల్లించలేదు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రభుత్వాల మోసాలతో ప్రజలు విసిగిపోయారు.

తెలంగాణాలో డబుల్ ఇంజన్ సర్కార్ కు అవకాశం ఇచ్చేనందుకు ప్రజలు సిద్ధమౌతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో బీజేపీ కి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. వివిధ గ్రామాల్లో ఉప సర్పంచ్ స్థానాలు దక్కించుకోవడంతో పాటు వందలది సంఖ్యలో వార్డు సభ్యుల స్థానాలు మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో గెలుపొందడం జరిగింది. ఇరవైకి పైగా గ్రామాల్లో స్వల్ప ఓట్ల తేడాతో బీజేపీ రెండవ స్థానాన్ని దక్కించుకుంది. మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో ఇన్ని స్థానాలు బీజేపీ కైవసం చేసుకోవడం తొలిసారి, గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకోసం సాయశక్తులా పని చేసిన కార్యకర్తలు.


రాబోయే మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపల్ ఎన్నికల గెలుపే టార్గెట్ గా ప్రణాళిక.

# తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలల్లో న్యాయ విజ్ఞాన సదస్సు.




**కొల్లాపూర్, డిసెంబర్ 20 (నిజాయితీ) :** కొల్లాపూర్ కోర్టు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి దమ్ము ఉపనిషధ్వాని మరియు 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆర్. శరణ్య రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ కె. కవిత ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సు లో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి దమ్ము ఉపనిషధ్వాని విద్యార్థినులతో మాట్లాడుతూ పోక్సో చట్టము, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన విద్యా హక్కు చట్టం ద్వారా విద్యను మంచిగా అభ్యసించి ఉత్తమ పౌరులుగా ఎదిగి తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించాలని, సెల్ ఫోన్లను వినియోగించరాదని, మోటారు వాహనములు డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాత మాత్రమే వాహనములు నడపాలని తెలిపారు. విద్యార్థినులు తాము నిర్దేశించుకున్న మార్గాన్ని మాత్రమే ఎంచుకొని గురువులు చెప్పిన అంశాలను వత్తిడికి గురికాకుండా శ్రద్ధతో వింటూ చదువును కొనసాగించాలని తెలిపారు. సమాజంలో ఆడపిల్లలు స్వీయ రక్షణ కలిగి ఉండాలని తెలిపారు. 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆర్. శరణ్య మాట్లాడుతూ పర్యావరణాన్ని మన చేతులారా పాడుచేస్తున్నామని ప్రతి ఒక్కరు విధిగా పర్యావరణ రక్షణకు నడుం బిగించాలని, మొక్కలను నాటాలని వాటిని రక్షించి మన భావి తరాలకు ఉపయోగపడే విధంగా ఉంటూ పర్యావరణ రక్షణకు పాటుపడాలని తెలిపారు. సైబర్ క్రైమ్ కేసులు ఎక్కువగా వస్తున్నాయని, సెల్ ఫోన్లలో వచ్చే ప్రమాదకరమైన లింకులను నొక్కి నష్టపోరాదని తెలిపారు. ఇట్టి సదస్సుకు హాజరైన న్యాయవాది భుజాల భాస్కర్ రెడ్డి విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థినులకు తన మిమిక్రీతో ఆకట్టుకొని విద్యార్థినులకు ఆనందపరిచారు. న్యాయవాది జె.సి. కుర్మయ్య విద్యార్థినులకు ఎఫ్.ఐ.ఆర్. గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె . కవిత మాట్లాడుతూ న్యాయదేవతలైన న్యాయమూర్తులు మా ముంగిట వచ్చి మా విద్యార్థినులకు నిత్యం ఎదురయ్యే సమస్యల యొక్క చట్టాలను వివరించడం మా పిల్లల అదృష్టని, ఇట్టి అవగాహన సదస్సు మాకు, మా విద్యార్థినులకు ఎంతగానో ఉపయోగపడిందని తెలిపారు. ఇట్టి సమావేశానికి న్యాయవాది ఎస్. రాజేష్, న్యాయశాఖ సిబ్బంది, లోక్ అదాలత్ సిబ్బంది, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్ హాజరయ్యారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో న్యాయమూర్తులు మొక్కలు నాటారు. అనంతరం న్యాయమూర్తులు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో న్యాయ శాఖ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.

# నాగర్ కర్నూల్ జిల్లాలో 10 వార్డ్ మెంబర్ స్థానాలను గెలుచుకున్న బిఎస్పీ అభ్యర్థులు



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 19 (నిజాయితీ) :** బహుజన సమాజ్ పార్టీ పత్రిద్భలంతో సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ స్థానాలలో పోటీచేసి గెలుపొందిన అభ్యర్థులను మరియు పోటీ చేసిన అభ్యర్థులను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఇ కార్యక్రమానికి బిఎస్పీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్ అధ్యక్షత వహించడం జరిగింది. ఇ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న, జిల్లా ఇంచార్జ్ బీసమోళ్ళ యోసేపు, నాగర్ కర్నూల్ జిల్లా జోన్ ఇంచార్జ్ పృథ్వీరాజ్, నాగర్ కర్నూల్ జిల్లా ఇంచార్జ్ సి. కళ్యాణ్ లు మాట్లాడటం జరిగింది. బహుజన సమాజ్ పార్టీ స్థానిక ఎన్నికల్లో ఇంత బలంగా పోటీ చేయడం జిల్లాలో ఇదే మొదటిసారి అనీ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 52 వార్డ్ మెంబర్ స్థానాలలో పోటీ చేసి 10 వార్డ్ మెంబర్ స్థానాలు గెలుపొందడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ఇందులో తెల్కపల్లి మండలం, గట్టురాయిపాకుల గ్రామంలో ఆలేటి శివ వార్డ్ మెంబర్ ఎన్నిక ఏకగ్రీవం అయిందని తెలిపారు. అట్లాగే 16 సర్పంచ్ స్థానాల్లో పోటీ చేశామని స్పష్టం చేశారు. పాలెం, నల్లవెల్లి, తూడుకుర్తి జమిస్తాపూర్ తదితర గ్రామాలలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు దీటుగా పోటీ చేయడం జరిగిందన్నారు. ఇ నాలుగు సర్పంచ్ స్థానాలలో అధికార, ప్రతిపక్ష పార్టీల గెలుపోటములను సైతం ప్రభావితం చేశామని అన్నారు. ఇ గెలుపు, ఓటములను స్ఫూర్తిగా తీసుకుని జిల్లాలో మరింత బలంగా బహుజన ఉద్యమాలను నిర్మిస్తామన్నారు. జిల్లాలోని పేద ప్రజల గొంతుకగా బిఎస్పీ పార్టీ నిరంతరం ఉంటుందని తెలిపారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ మరియు కౌన్సిలర్ ఎన్నికల్లో కూడా బిఎస్పీ శ్రేణులు సత్తా చాటుతారని పేర్కొన్నారు. ఇ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ఆంజనేయులు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ హర్ష ముదిరాజ్, జిల్లా కోశాధికారి దాస్, అసెంబ్లీల ఇంచార్జ్ లు కృపానందం, కూసునూర్ శ్రీను, అసెంబ్లీల అధ్యక్షులు గుద్దటి మల్లన్న, మడుపు నాగేష్, బొల్లి కురుమయ్య, ధన్నారం బాలు, నాయకులు రమేష్, శ్రీను, రామకృష్ణ, నాగరాజు, మధు, శ్రీరాములు, విధాత, రాజశేఖర్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో అయ్యప్ప పడిపూజ, బిక్ష కార్యక్రమం

## శ్రీ లక్ష్మీ కృష్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో వైభవంగా పూజలు



**మహబూబ్ నగర్, డిసెంబర్ 19 (నిజాయితీ) :** వనపర్తి జిల్లా కేంద్రం సమీపంలోని నాగవరం గ్రామ శివారులో గల శ్రీ లక్ష్మీ కృష్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శనివారం అయ్యప్ప స్వాముల పడిపూజ,( భిక్ష) కార్యక్రమం నిర్వహించారు. ఈ పడిపూజ బిక్ష కార్యక్రమాన్ని వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన అయ్యప్ప స్వామి దేవాలయం మొదటి ప్రాకార నిర్మాతలు మున్నూరు సుచిత్ర దేవి మున్నూరు రవీందర్ న్యాయవాది ఆధ్వర్యంలో పడిపూజ బిక్ష కార్యక్రమ నిర్వహించారు ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లాలోని అయ్యప్ప గురు స్వాములు భక్తులు రాజకీయ ప్రముఖులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకుడు ప్రముఖ న్యాయవాది మున్నూరు రవీందర్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి పడిపూజ అంటే అయ్యప్ప దీక్ష మాల లో ఉన్న భక్తులు 41 ఒకరోజు నియమనిష్టలతో అయ్యప్ప స్వామి మాలాధారణలో పూజలు నిర్వహిస్తారని 18 పడిమెట్ల ప్రాముఖ్యతను తెలుసుకుంటూ అయ్యప్ప స్వాములు ఆత్మశుద్ధి కోసం చేసే ఒక ముఖ్యమైన పూజా విధానం పడిపూజ బిక్ష కార్యక్రమం అంటారు అని ఆయన తెలిపారు. ఈ అయ్యప్ప స్వామి మాల ధరించిన స్వాములు దీపాలు వెలిగించి దీక్షతో నామస్మరణ నైవేద్యాన్ని స్వామికి సమర్పిస్తారని అదేవిధంగా శ్లోకాలు, చదవడం కామ క్రోధి, వె ూ వ ా % శీ %, లోభం, మదం, పాటిస్తూ బిక్ష అ న ం త ం ం స్వాములు ఆహారాన్ని బ ు జి స్త ం ని తెలిపారు. పూజా కా ర్య క్ర మా ని కి అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సబిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తైలం శంకర్ ప్రసాద్, పలువురు న్యాయవాదులు, జర్నలిస్టు రవిశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సిట్ విచారణ కీలకఅంశాలపై ఫోకస్



**హైదరాబాద్, డిసెంబరు20 :** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ మరింత వేగం పుంజుకుంది. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తాజాగా కొత్త ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు (శనివారం) నుంచి కీలక విచారణను ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రధాన నిందితుడిగా భావిస్తున్న ప్రభాకర్ రావును పోలీసులు మళ్లీ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. జూబ్లీహిల్స్ పీఎస్‌లో ప్రస్తుతం ప్రభాకర్ రావును సిట్ అధికారులు తీవ్రంగా విచారిస్తున్నారు. ఈ కేసును సమగ్రంగా పరిశీలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సిట్‌ను నియమించగా.. ఆ బృందంతో నిన్న (శుక్రవారం) హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేసు పురోగతి, విచారణ విధానం, సాంకేతిక అంశాలు, ఆధారాల సేకరణ వంటి పలు కీలక విషయాలపై సిట్ అధికారులకు సీపీ స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. ఈ సూచనల మేరకు శనివారం ఉదయం నుంచే పలువురు సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని విచారణ ప్రారంభించారు. అధికారులు ఈ వారం రోజుల పాటు ప్రభాకర్ రావును నిరంతరంగా ప్రశ్నించనున్నారు. సిట్ విచారణను సమర్థవంతంగా నిర్వహించేందుకు బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక రూమ్‌ను కేటాయి ంచారు. అక్కడే కస్టోడియల్ విచారణ జరగనుంది. ప్రభాకర్ రావును ఈ నెల 25వ తేదీ వరకు కస్టడీలో ఉంచి విచారించేందుకు కోర్టు అనుమతి లభించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ కేసులో అరెస్టయిన ఇతర నిందితులను కూడా సిట్ అధికారులు పిలిపించి, ప్రభాకర్ రావు ఎదుటే ప్రశ్నిస్తున్నారు. గతంలో వారు ఇచ్చిన స్టేట్‌మెం ట్లు, సాంకేతిక ఆధారాలు, డేటా విశ్లేషణ ఆధారం గా ప్రభాకర్ రావును సమగ్రంగా విచారిస్తు న్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా భావిస్తున్న ప్రణీత్ రావుతో కలిపి కూడా ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నారు. వీరిద్దరి మధ్య జరిగిన సంభాష ణలు, ఆదేశాలు, అమలైన విధానం, రాజకీయ నేతలు, ఇతరుల ఫోన్ల ట్యాపింగ్ అంశాలపై స్పష్టత కోసం అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ వారం రోజుల విచారణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కీలక నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన కొత్త ఆధారాలు, మరికొందరి పాత్రపై స్పష్టత వచ్చే అవకాశం ఉండటంతో రాజకీయ, పరిపాలనా వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

# సహచరుడి మృతి పాడె మోసిన పొంగులేటి కన్నీటి వదనంతో



రాజకీయాలు అంటే నిత్యం విమర్శలు చేసుకోవడం, ఆరోపణలు అని మాత్రమే అనుకుంటారు చాలా మంది. పార్టీలు, సిద్ధాంతాల పరంగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకునే నేతలు.. వ్యక్తిగ తంగా మాత్రం అందరితో కలివిడిగా ఉంటూ సత్సంబంధాలు కొనసాగిస్తారు. రాజకీయాలకు అతీతంగా అందరితో స్నేహ సంబంధాలను నెరిపే నాయకులు ఎందరో ఉన్నారు. వ్యక్తిగ తంగా నిర్వహించుకునే కార్యక్రమాల్లో పాల్గొని సందడి చేస్తుం టారు. అలాగే కష్టం వస్తే కదిలి వస్తారు. సహచరులు ఎవరైనా మరణిస్తే పదవి, హోదాలను పక్కన పెట్టి మరీ వస్తారు. తాజా గా ఇదే సీన్ కనిపించింది. అనుచరుడి అంత్యక్రియల్లో పాడె మోశారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకుడు యడవల్లి రామిరెడ్డి చనిపోయారు. రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఆయన తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్ను మూశారు. ఆయన మృతితో నియోజకవర్గంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. యడవల్లి మృతి గురించి తెలుసుకున్న తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయన నివాసానికి తరలి వచ్చారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ.. తన వెన్నంటి నడిచిన యడవల్లి మరణం తనను తీవ్రంగా కలచివేసింది అన్నారు. అనుచరుడి అకాల మరణంతో కన్నీటి పర్యంతమైన పొంగులేటి.. తన హోదాని పక్కన పెట్టి మరీ.. రామిరెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయన పాడె మోశారు. ఈ దృశ్యం ప్రతి ఒక్కరిని కదిలించింది. యడవల్లి రామిరెడ్డి అంత్యక్రియలు శనివారం నాడు పాలేరులో నిర్వహించారు. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి తన ప్రోటోకాల్‌ను పక్కన పెట్టి మరీ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. రామిరెడ్డికి కడసారి వీడ్కోలు పలుకుతూ మంత్రి పొంగులేటి స్వయంగా పాడె మోశారు. సాధారణ కార్యకర్తలు, ఇతర నాయకులతో కలిసి శ్మశాన వాటిక వరకు నడిచి రామిరెడ్డిపై తనకు ఉన్న అపారమైన గౌరవాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు. ఒక రాష్ట్ర మంత్రి హోదాలో ఉండి కూడా, తన అనుచరుడి కోసం పొంగులేటి.. ఆ హోదాను పక్కకు పెట్టి మరీ పాడె పట్టి.. కడసారి వీడ్కోలు పలకడాన్ని చూసి స్థానికులు భావోద్వేగానికి గురయ్యారు. సీనియర్ నాయకుడు రామిరెడ్డి మృతితో పాలేరు గ్రామంలో తీవ్ర విషాదం నిండుకుంది. ఆయనను కడసారి చూసేందుకు.. భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పార్టీ ఎంతో నిబద్ధత గల సీనియర్ నాయకుడిని కోల్పోయింది అన్నారు. తన రాజకీయ ప్రయాణంలో రామిరెడ్డి పాత్ర మరువలేనిది అని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# వారంతా ఒకవైపు బీఆర్ఎస్ మరోవైపు



**హాలియా, డిసెంబర్ 20 :** కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసులు, ఎన్నికల అధికారులు ఒకవైపు.. బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరోవైపు అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులు లేకుండా బైట తిరిగే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల కంటే పోలీసులు, ఎస్ఐలు ఎక్కువ పనిచేస్తున్నట్లు విమర్శించారు. శనివారం నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియాలోని లక్ష్మీ గార్డెన్‌లో బీఆర్ఎస్ బలపర చగా ఎన్నికైన 60 మంది నూతన సర్పంచులకు ఆత్మీయ సన్మాన ం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమానికి జగదీశ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేసీఆర్ కారు గుర్తు వస్తదని.. అది అందరిని తొక్కుకుంటా పోతదన్నారు. ఈ రెండేళ్లలో నియో జకవర్గానికి ఏమీ పని చేశారో జానారెడ్డి, ఎంపీ, ఎమ్మెల్యేలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఓట్లా నాడే రాజకీయాలు తర్వాత గ్రామాలు అన్ని తమవే అని భావించి ఆ విధంగానే పరిపా లించినట్లు తెలిపారు. ఇప్పుడు ప్రలోభాలకు పాల్పడుతున్నట్లు దుయ్యబట్టారు. ఇచ్చిన ఇండ్లు కట్టాలి అంటే ఉన్నది అమ్మాలి అనే పరిస్థితి తలెత్తిందన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పెద్ద పెద్ద నాయకులు రెండేళ్ల తర్వాత మీ వెంటే మేము అంటూ బీఆర్ఎస్‌లోకి వస్తారన్నారు. నల్లగొండ జిల్లాలో ఎలక్షన్ అంటే రాజకీయ ఘర్షణలు ఉండేవి. కానీ కేసీఆర్ వచ్చినాక, 60 ఏండ్లు వారు చేయని అభివృద్ధి పదేండ్లలో అభివృద్ధి చేసి చూపించినట్లు తెలిపారు. పేద ప్రజల కోసం కేసీఆర్ ఏమీ చేసిండో అన్ని బంద్ చేసి కమీషన్ పథకాలు మాత్రమే తీసుకొస్తున్నట్లు తెలిపారు. కారు 100 కిలోమీటర్ల వేగంతో వస్తుందని.. చెయ్యి ఖతం అవుతాదని, దుర్మార్గ ప్రభుత్వంనికిదే పునాది అని తెలిపారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు హాలియా పట్టణంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ తీశారు.

# అబద్దాలు ఆడడంలో నోబెల్ ప్రైజ్ ఇస్తే అది రేవంత్ రెడ్డికే ఇవ్వాలి



**సంగారెడ్డి :** పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ స్థానాలను కాంగ్రెస్ తన ఖాతాల్లోకి వేసుకుందని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. రాజకీయాల్లో అబద్దాలు ఆడడంలో నోబెల్ ప్రైజ్ ఇస్తే అది రేవంత్‌రెడ్డికే ఇవ్వాలని విమర్శించారు. సంగారెడ్డి నియోజకవర్గంలో గెలిచిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్ల సన్మాన కార్యక్రమానికి హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎప్పుడైనా లోకల్ బాడీ ఎన్నికల్లో అధికార పార్టీ 90 శాతం గెలిస్తే పది పైసలు ప్రతిపక్ష పార్టీలు గెలుస్తాయి. కానీ బీఆర్ఎస్ 40 శాతం అంటే 4వేలకు పైగా సర్పంచ్ స్థానాలను గెలిచింది. సంగారెడ్డిలో 34 సర్పంచులు గెలిస్తే అందులో 27 గెలిచామని రేవంత్ రెడ్డి చెప్తున్నాడని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ 50 శాతంలోపే సర్పంచులు గెలిస్తే 66 శాతం గెలిచామని రేవంత్ రెడ్డి బుకాయిస్తున్నాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ముఖానికి ఎరువులు ఇచ్చే తెలివి లేదని అన్నారు. పంట పండాలంటే నీళ్లు కావాలి. కరెంటు కావాలి. ఎరువులు కావాలి. రేవంత్ రెడ్డి ఏమంటున్నాడు అప్పులు కావాలి. మ్యాపులు కావాలి అంటున్నాడు. ఎరువు బస్తాలు కావాలంటే యాప్‌లో కొట్టండి అంటున్నాడు. ఎప్పుడైనా నీ మొఖానికి వ్యవసాయం చేసావా? రైతుల కష్టం మీకు తెలుసా? నని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో కరెంటు ఫుల్. నీళ్లు ఫుల్. ఎరువులు ఫుల్. రేవంత్ రెడ్డి వచ్చినంక రెండుసార్లు రైతుబంధు ఎగ్గొట్టిండు, కరెంటు 14 గంటలు కూడా వస్తలేదు, ఎరువుల కోసం లైన్ లో నిలబడి గోసపడుతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ 10, 12 స్థానాలకు మించి గెలవదని తెలిపారు. ప్రజలందరూ మళ్లీ కేసీఆర్ కావాలని ఎదురుచూస్తున్నారని తెలిపారు. ధైర్యముంటే కో ఆపరేటివ్ ఎన్నికలు జరపాలి .మున్సిపాలిటీల పదవి కాలం పూర్తయి సంవత్సరమవుతున్నా ఎన్నికలు పెట్టట్లేదు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎందుకు పెట్టట్లేదని ప్రశ్నించారు. కోపరేటివ్ ఎలక్షన్ పెట్టమంటే కూడా కాంగ్రెస్ నాయకులను నామినేట్ చేసుకుందామని జీవో ఇచ్చారని హరీష్ రావు వెల్లడించారు. ధైర్యముంటే, రైతులకు మేలు చేసే నాయకుడివి అయితే నామినేటెడ్ కాకుండా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. 15వ ఆర్థిక సంఘం డబ్బులు 85 శాతం ఢిల్లీ నుంచి గల్లికే వస్తాయని ఎవరూ కూడా దానిని ఆపలేరని తెలిపారు. ఏ ప్రజాప్రతినిధికి లేని చెక్ పవర్ సర్పంచ్‌కు మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. గెలిచిన సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి సర్పంచ్ విధివిధానాలు, బాధ్యతలపై ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేస్తామన్నారు.

# మెడికల్ కాలేజీల పనితీరుపై నివేదిక ఇవ్వాల్సిందే



**హైదరాబాద్, డిసెంబర్ 20:** రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు, పరిశోధనలకు పెద్దపీట వేస్తూ వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్యను పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ కాలేజీల పనితీరుపై ఎంసీఎంసీ కమిటీలు ఇకపై ప్రతి నెలా నివేదికలు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చే విద్యార్థులకు భాషాపరమైన ఇబ్బందులు లేకుండా 'స్పోకెన్ ఇంగ్లీష్'లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఎంబీబీఎస్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ క్లాసులు నిర్వహించడంతో పాటు, ఇందు కోసం ప్రత్యేక టీచర్ల నియామకానికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేటు కాలేజీల్లో కన్వీనర్ కోటా విద్యార్థుల నుంచి హాస్టల్, మెస్ పేరుతో అదనపు ఫీజుల వసూళ్లపై నిఘా పెంచాలని ఆదేశించారు. అలాగే ప్రైవేట్ కాలేజీల్లో విద్యార్థుల ఆర్థిక ఇబ్బందులు, యాజమాన్యాల తీరుపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మెడికోల ఆత్మహత్యల నివారణకు కాలేజీల్లో సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులతో కౌన్సెలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పెరిగిన కాలేజీలకు అనుగుణంగా కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ పటిష్టం చేయడంతో పాటు సిబ్బంది పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అంతేకాకుండా హెల్త్ యూనివర్సిటీ సేవలను వేగవంతం చేసేలా కార్యకలాపాలన్నీ పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయాలని నిర్ణయించారు. అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్, లైబ్రరీలు, స్కిల్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచనలు చేశారు.

# ఏకంగా ఆస్పత్రిలోనే డ్రగ్స్ వినియోగం వ్యక్తి అరెస్ట్



**హైదరాబాద్, డిసెంబర్ 20:** మరికొద్దిరోజుల్లో నూతన సంవత్సరం రానుంది. దీంతో డ్రగ్స్ మూలాలపై ఇప్పటికే నార్కోటిక్స్ బ్యూరోతో పాటు హైదరాబాద్ పోలీసులు నిఘా పెట్టారు. ఈ క్రమంలో నగరంలోని ఓ ఆస్పత్రిలో డ్రగ్స్ కలకలం రేపుతోంది. ఎస్ఆర్ నగర్ పరిధిలోని ప్రైవేటు ఆస్పత్రిలో కేఫిటేరియా మేనేజర్ వద్ద డ్రగ్స్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మేనేజర్ ఆసిఫ్ వద్ద ఎండీఎంఏ డ్రగ్స్‌ను పట్టుకున్నారు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారిస్తున్నారు. గత కొంతకాలంగా ఆసిఫ్ వ్యక్తిగతంగానే డ్రగ్స్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లి సేవిస్తున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చాయి. అయితే ఎండీఎంఏ డ్రగ్ ఎవరి ద్వారా ఆసిఫ్‌కు సరఫరా అవుతుందనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా హైదరాబాద్‌లో ప్రతీ సారి డ్రగ్స్ వినియోగం భారీగా ఉంటోంది. ఈ ఏడాది ఎక్కడా కూడా డ్రగ్స్ మాట వినపడొద్దనే ఉద్దేశంతో పోలీసులు నిఘా కట్టుదిట్టం చేశారు. ఇందులో భాగంగా డ్రగ్స్ తీసుకుంటున్న ఆసిఫ్‌ను అదుపులోకి తీసుకుని పూర్తిగా విచారిస్తున్నారు పోలీసులు. అతడిచ్చే సమాచారంతో మరి కొంతమందిని పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం

# అది సిగ్గులేని సంసారం



**హైదరాబాద్, డిసెంబర్ 20:** కాంగ్రెస్‌లో చేరినా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెప్పుకునే ఆ పది మంది ఎమ్మెల్యేల జీవితం 'సిగ్గులేని సంసారం' అంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాట్ కామెంట్ చేశారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. స్పీకర్ విచిత్రమైన తీర్పు ఇచ్చారని, ఆ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో ఉంటే తమతోపాటు వచ్చి కూర్చోవాలని సవాల్ విసిరారు. 'చేర్చుకున్న వాళ్లు మా వాళ్లు కాదు' అని కాంగ్రెస్ చెబుతోందని ఎగతాళి చేశారు. కేసీఆర్.. తెలంగాణ సాధన వల్లే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని, లేకపోతే వారికి పదవులే లేవని తలసాని చెప్పారు. 'ఇంకా రెండేళ్లే... తర్వాత మనమే వస్తాం. ఎలా డ్యాన్స్ ఆడిస్తామో అలా ఆడిస్తాం' అని తలసాని హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సీఎం రేవంత్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల హామీతో కాంగ్రెస్ మోసం చేసిందని, సంక్షేమ నిధులు ఎమ్మెల్యేల ఇళ్ల నుంచి వస్తున్నాయా అని ప్రశ్నించారు. సచివాలయం, ప్రజా భవన్ బాగాలేవని కాంగ్రెస్ అంటోంది.. మరి.. రోజూ అక్కడే ఎందుకు కూర్చొంటారని తలసాని ఎద్దేవా చేశారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా ఇలాంటి దరిద్రమైన ప్రభుత్వం చూడలేదని తలసానిఅన్నారు. రాష్ట్రంలో 25 ఏళ్ల వరకు కాంగ్రెస్ అనే మాటే రాదని తలసాని జోస్యం చెప్పారు.

# తెలంగాణలో ఘోర రోడ్డు ప్రమాదం




**రంగారెడ్డి, డిసెంబరు20 :** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పరిధిలోని పీవీ ఎక్స్‌ప్రెస్‌వేపై శనివారం) ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పీవీ ఎక్స్‌ప్రెస్‌వేలోని పిల్లర్ నంబర్ 253 వద్ద మూడు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఒక్కసారిగా జరిగిన ఈ ప్రమాదంతో అక్కడున్న స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రమాద ధాటికి వాహనాలు దెబ్బతినగా, పలువురికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని అంబులెన్సుల ద్వారా సమీప ఆస్పత్రులకు తరలించారు. గాయాల తీవ్రతపై పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై విచారణ ప్రారంభించారు. ఈ ప్రమాదం కారణంగా పీవీ ఎక్స్‌ప్రెస్‌వేపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఉప్పర్‌పల్లి నుంచి ఆరంఘర్ చౌరస్తా వరకు వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ట్రాఫిక్ నిలిచిపోవడంతో ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమంగా క్లియర్ చేస్తూ వాహనాలను మళ్లించేందుకు చర్యలు చేపట్టారు.

# సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోయామని ఫ్రస్టేషన్



**ఆదిలాబాద్ జిల్లా:** సర్పంచ్ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక కాంగ్రెస్ నాయకులు బరితెగిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలుచోట్ల గెలిచిన అభ్యర్థులపై దాడులకు దిగగా.. తాజాగా ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థి కుటుంబసభ్యులు ఏకంగా ఎడ్లబండిని అడ్డంపెట్టి రోడ్డునే మూసివేశారు. అంతటితో ఆగకుండా నచ్చజెప్పేందుకు వచ్చిన పోలీసులపైనా దాడికి తెగబడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం చిన్న బుగ్గారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి చంద్రకళపై బీఆర్ఎస్ అభ్యర్థి ఉజ్వల్ యాదవ్ గెలిచాడు. దీంతో చంద్రకళ భర్త, ఆమె కుటుంబసభ్యులు ఓటమిని జీర్ణించుకోలేకపోయారు. తమను ఓడించిన గ్రామస్తులపై కక్షతో తమ ఇంటి ముందు దారికి అడ్డంగా ఎడ్లబండిని పెట్టి రోడ్డును మూసివేశారు. అటువైపు నుంచి ఎవరూ వెళ్లకూడదని తీర్మానం చేశారు. ఇదే విషయంపై గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు వచ్చి ఎడ్లబండిని పక్కకు తీసి రోడ్డును క్లియర్ చేసేందుకు యత్నించారు. ఈ క్రమంలో ఎడ్లబండిని పక్కకు తీస్తున్న పోలీసులపై చంద్రకళ కుటుంబసభ్యులు దాడికి తెగబడ్డారు. ఓ కానిస్టేబుల్‌ను రాయితో చితకబాదారు. ఈ ఘటనలో ఎస్సై, కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. కాగా, దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది

TGTEL/25/A3750 ... నిజమే ...

నిజాయితి

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# ప్రతిష్ఠాత్మకంగా 'ముస్తాబు' నిర్వహిస్తాం: మంత్రి డీబీవీ స్వామి



**ప్రకాశం, డిసెంబరు20 :** ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్‌లో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆంధ్రప్రదేశ్ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ) సూచించారు. శనివారం) పొన్నలూరులో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ పి. రాజబాబు పాల్గొన్నారు. గ్రామంలో రూ. 65 లక్షల విలువైన రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి డీబీవీ స్వామి మాట్లాడారు. ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, ఆర్థికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని నిర్మించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని వ్యాఖ్యానించారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించేందుకు ఏపీ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ముస్తాబు కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ముస్తాబు కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలో సీఎం చంద్రబాబు లాంఛనంగా ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పుకొచ్చారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు నరమేధమే విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు



**విశాఖపట్నం, డిసెంబరు20 :** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులపై భారతదేశం అంతటా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఘటనలు మానవ హక్కుల ఉల్లంఘనగా భావిస్తూ వివిధ వర్గాలు గట్టిగా నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా సామాన్య ప్రజల నుంచి రాజకీయ నాయకుల వరకు పలువురు ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నారు. హిందువులపై జరుగుతున్న హింసను అరికట్టాలని, బాధితులకు రక్షణ కల్పించాలనే డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందించారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న ఘటనలను తప్పుబట్టారు. అక్కడ హిందువులపై జరుగుతున్న దాడులను 'నరమేధం'గా అభివర్ణిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న నరమేధంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం హిందువుల మీద జరుగుతున్న దాడులు నరమేధాన్ని ఖండించని వారు భారతీయులేనా? అని ప్రశ్నించారు. ఈ దాడులపై ఖండించని వారికి రాజకీయ పార్టీలకు భారతదేశంలో ఉండే నైతిక హక్కు ఉందా? అని నిలదీశారు. వీటిని ఖండించలేని వారిని మనమే దేశం నుంచి బహిష్కరిస్తామని విజయసాయిరెడ్డి హెచ్చరించారు. మొత్తంగా బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల అంశం భారత దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది. విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ ఘటనలపై మౌనం వహించడం దేశానికి, మానవత్వానికి ద్రోహమని విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రజల్లో భావోద్వేగాలను రేకెత్తిస్తున్నాయి.

# ప్రైవేట్ కొరియర్ సర్వీసులకు ధీటుగా పోస్టాఫీసులు



**అమరావతి, డిసెంబర్ 20:** రైల్వే తర్వాత అత్యధికంగా పోస్టల్ శాఖలో 4.50 లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శనివారం నాడు విట్ యూనివర్సిటీలో జెన్ జెడ్ పోస్టాఫీసును కేంద్రమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ.. పోస్టల్ శాఖ ఉద్యోగులందరినీ సమర్థవంతంగా ఉపయోగించుకుంటే దేశంలోనే పటిష్టమైన శాఖగా పోస్టల్ డిపార్ట్‌మెంట్ నిలుస్తుందన్నారు. లేటెస్ట్ టెక్నాలజీ రావడం వల్ల ఎక్కడెక్కడ ఏం జరుగుతుందో సులభంగా తెలుస్తోందని తెలిపారు. కేవలం లెటర్స్ బట్వాడాకే పరిమితం కాకుండా కాకు ఒడా ఈ కామర్స్ ప్లాట్ ఫాంగా మార్చామని చెప్పారు. ప్రతి ఉద్యోగి తమ విధులు సజావుగా నిర్వహించేలా చూస్తున్నామన్నారు. సాంకేతికత సాయంతో ప్రైవేట్ కొరియర్ సర్వీసులకు ధీటుగా పోస్టాఫీసులను తయారు చేస్తున్నామని తెలిపారు. మార్కెటింగ్ కోసం ఓ నిపుణుడిని ప్రత్యేక అధికారిని నియమించామని.. మానవ వనరులను సక్రమంగా వాడుకోవడంపై దృష్టి సారించామని అన్నారు. జెన్ జెడ్ పోస్టాఫీసు ఏర్పాటు లక్ష్యం యువతను ప్రభుత్వ వ్యవస్థలో భాగస్వామ్యులను చేయడమే అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మూడు జెన్ జెడ్ పోస్టాఫీసులు ఏర్పాటు చేశామని.. దేశ వ్యాప్తంగా దాదాపు 50 జెన్ జెడ్ పోస్టాఫీసులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోస్టల్ శాఖలో పెట్టే ఖర్చులతో 89 శాతం జీతాలకు సరిపోతున్నాయన్నారు. సామాజిక బాధ్యతగా చేసే కార్యక్రమాల వల్ల తాము ఎక్కువ చార్జీలు వసూలు చేయటం లేదని.. అందుకే ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు ఆలోచిస్తున్నామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారి యా, పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల అతిథి గృహంలో కోడిగుడ్లు చికెన్ చూశా



**తిరుమల:** తిరుమలలోని ఓ విశ్రాంతిగృహంలో తాను కోడిగుడ్లు, చికెన్ ఉన్నట్టు గుర్తించానని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదంటూ ఓ వైసీపీ నేత విడుదల చేసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'శ్రీనివాస్ నాయక్ అనే నేను వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శిని. 17వ తేదీన తిరుమలలోని కౌస్తుభం విశ్రాంతి భవనంలో 538 నెంబరు గదిని అద్దెకు తీసుకున్నా. అక్కడికి వెళ్లే సమయంలో పారిశుధ్య కార్మికులు గదిని శుభ్రపరిచి చికెన్, కోడిగుడ్లు ఉన్న ఓ కవర్‌ను బయట పడేయడాన్ని గుర్తించా. లడ్డూలో కల్తీ జరిగిందని నానా రోత చేసిన సీఎం, డిప్యూటీ సీఎం, టీటీడీ చైర్మన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి. ఈ విషయాన్ని మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తా' అని ఆ వీడియోలో పేర్కొన్నారు. అయితే, ఆ వీడియోలో కోడిగుడ్లు కానీ, చికెన్ కానీ కనిపించకపోవడం గమనార్హం. 538 గదిలోకి కొందరు యాత్రికులు నిషేధిత వస్తువులైన కోడి గుడ్లను తెచ్చినట్టు తమ దృష్టికి వచ్చిందని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని టీటీడీ శుక్రవారం రాత్రి ఓ ప్రకటన ద్వారా స్పందించింది. కోడిగుడ్లను తెచ్చిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేసింది.

# జగన్ అక్రమాస్తుల కేసులో ఊహించని పరిణామం




**హైదరాబాద్, డిసెంబరు 20:** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసులో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును విచారిస్తున్న నాంపల్లి సీబీఐ ప్రత్యేక కోర్టులో కీలక మార్పులు జరగడంతో విచారణ మరింత ఆలస్యమయ్యే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటివరకు ఈ కేసు అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికీ, తుది దశకు చేరుకోకపోవడం రాజకీయ, న్యాయవర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తోంది. తాజాగా నాంపల్లి సీబీఐ కోర్టు న్యాయాధికారి రఘురాం బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కొత్త న్యాయాధికారిగా పట్టాభిరామారావును నియమించారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుత న్యాయాధికారి ఈ నెల 22 తర్వాత రిలీవ్ కావాలని, 29వ తేదీలోగా నూతన వ్యక్తి పోస్టింగ్‌లో చేరాలని ఆదేశాలు వెలువడ్డాయి. ఈ మార్పుతో జగన్ అక్రమాస్తుల కేసు విచారణను మరోసారి కొత్త న్యాయాధికారి ప్రారంభించనున్నారు. జగన్ అక్రమాస్తుల కేసులో గతంలో కూడా పలుమార్లు న్యాయాధికారులు మారడంతో విచారణ ప్రతిసారి మొదటి నుంచి ప్రారంభమవుతోందన్న విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా డిశ్చార్జ్ పిటిషన్ల విచారణ ఇప్పటికీ పూర్తికాకపోవడం గమనార్హం. ఏళ్ల తరబడి కేసు కొనసాగుతున్నా, ప్రధాన కేసులు ట్రయల్ దశకు వెళ్లకుండా నిలిచిపోయాయి. దీనికి కారణం పదేపదే డిశ్చార్జ్ పిటిషన్లు దాఖలు చేయడమేనన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధాన కేసుల విచారణకు వెళ్లకుండా అడ్డుకునేందుకు జగన్ తరఫున వ్యూహాత్మకంగా డిశ్చార్జ్ పిటిషన్లు వేస్తున్నారని న్యాయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ కారణంగా కేసు ముందుకు సాగడం లేదనే విమర్శలు వస్తున్నాయి. మరోవైపు, ఈ కేసు త్వరితగతిన విచారించి తీర్పులు వెల్లడించాలని గతంలో సుప్రీంకోర్టు, హైకోర్టులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆ ఆదేశాలు అమల్లోకి రాకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. న్యాయాధికారుల మార్పు, డిశ్చార్జ్ పిటిషన్లపై దీర్ఘకాల విచారణ వంటి అంశాల వల్ల జగన్ అక్రమాస్తుల కేసు ఎప్పటికప్పుడు ఆలస్యం అవుతూనే ఉంది. ఈ పరిస్థితి న్యాయవ్యవస్థపై ప్రజల్లో అనేక సందేహాలకు తావిస్తోంది. రాజకీయంగా కూడా ఈ కేసు ఎప్పుడు ముగుస్తుందన్న అంశం కీలకంగా మారింది. కొత్త న్యాయాధికారి పట్టాభిరామారావు బాధ్యతలు చేపట్టిన తర్వాత అయినా విచారణ వేగవంతమవుతుందా? ప్రధాన కేసులు ట్రయల్‌కు వెళ్లే అవకాశముందా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మొత్తంగా జగన్ అక్రమాస్తుల కేసులో జాప్యం అవుతోండటంతో న్యాయ ప్రక్రియపై, కేసు భవితవ్యంపై రాజకీయ, సామాజిక వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

# జీరాంజీ బిల్లుతో పేదలకు లాభం లేదు




**విజయవాడ, డిసెంబర్ 20:** కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీరాంజీ బిల్లు వల్ల పేదలకు ఎటువంటి ఉపయోగమూ లేదని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. గతంలో ఉన్న ఉపాధిహామీ చట్టాన్ని రద్దుచేసి కొత్తగా జీరాంజీ పథకాన్ని తీసుకొచ్చారని కేంద్ర ప్రభుత్వం తీరుపై విమర్శలు గుప్పించారు. దీనిలో కార్మికులకు గానీ, రాష్ట్రాలకు గానీ ఎటువంటి హక్కులూ లేవన్నారు. గతంలో కనీసం 100 రోజులు పని పేరుతో 50 రోజులన్నా కార్మికులకు ఉపాధి లభించేదని.. ఇప్పుడు కేంద్రం దయాదాక్షిణ్యాలపై ఉండేలా చేశారని విమర్శించారాయన. ఉపాధి హామీ పథకం వ్యవసాయ పనులకు ఆటంకమని చెబుతున్నారని.. అలాంటిదేమీ లేదని అనేక నివేదికలు, పరిశోధనలు బయటపెట్టాయని రాఘవులు తెలిపారు. గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికుల శ్రమను కార్పొరేట్లు దోచుకునేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందన్నారాయన. పథకంలో నిధుల వాటా గతంలో కేంద్రానికి 90 శాతం రాష్ట్రానికి 10 శాతం వాటా ఉండేదని.. కానీ, ఇప్పుడు 60:40 శాతంగా మార్చి, రాష్ట్రాలపై భారం మోపుతున్నారని కేంద్ర ప్రభుత్వం తీరును ఎండగట్టారాయన. ఆకలిచావులు, వలసలు నివారించేందుకు ఉపయోగపడిన ఈ చట్టాన్ని రద్దు చేయడం వల్ల మళ్లీ ఆకలిచావులు పెరిగే ప్రమాదం ఉందని రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ పథకానికి నిధుల కేటాయింపు డిమాండ్‌ను బట్టి కాకుండా.. రాజకీయ అవసరాలకు తగిన విధంగా కేటాయించేలా నిబంధనలు రూపొందించారని రాఘవులు విమర్శించారు. గతంలో కేంద్రం ముందుగానే నిధులు ఇచ్చేదని.. ఇప్పుడు పనిచేసిన తరువాత బిల్లు ఇచ్చేలా పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఉపాధి కల్పనలో ఆలస్యమయితే గతంలో కేంద్రమే పెనాల్టీ చెల్లించేదని.. ఇప్పుడు ఆ బాధ్యతను రాష్ట్రం మీదకు నెట్టేశారని వివరించారు. ఈ అంశంపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి మాట్లాడటం లేదని, ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ కూడా గట్టిగా ప్రశ్నించడం లేదని రాఘవులు విమర్శించారు. సెలక్టు కమిటీకి పంపించాలని చెప్పి వైసీపీ చేతులు ముడుచుకు కూర్చుందని.. ఈ రెండు పార్టీలు మోడీని చూసి భయపడుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్న మూడు పార్టీలు మోడీతో అనుసరిస్తున్న తీరువల్ల రాష్ట్రానికి తీవ్రనష్టం వాటిల్లుతుందని రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమకు అనువుగా ఉండేలా పారిశ్రామిక పాలసీని మార్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాఘవులు డిమాండ్ చేశారు.

# అమరావతికి ఐకానిక్ కళ కృష్ణానదిపై 6 లేన్ల అద్భుతం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని దేశంలోని ప్రధాన నగరా లతో అనుసంధానంపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఫోకస్ పెట్టారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో కూడిన గ్రీన్ ఫీల్డ్ నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇక ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ంలోని జాతీయ రహదారుల నెట్‌వర్క్ బలోపేతంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ భేటీలో ప్రధానంగా కృష్ణానదిపై ప్రతిపాదించిన 6 లేన్ల ఐకానిక్ కేబుల్ స్టేడ్ వంతెన నిర్మాణంపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చర్చించారు. రాజధాని అమరావతికి తలమానికంగా నిలిచే ఈ ఐకానిక్ వంతెన నిర్మాణ బాధ్యతను జాతీయ రహదారుల సంస్థ చేపట్టాలని సీఎం చంద్రబాబు కోరారు. మూలపాడు వద్ద నిర్మించే ఈ వంతెన ద్వారా అమరావతిని మూడు కీలక జాతీయ రహదారులతో అనుసంధానించవచ్చని వివరించారు. విజయవాడ-హైదరాబాద్, చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారులతో పాటు తీరప్రాంత రోడ్ కారిడార్‌ను ఈ వంతెన నేరుగా కలుపుతుందని సీఎం తెలిపారు. హైదరాబాద్ %-% అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవేహైదరాబాద్ నుండి అమరావతి వరకు ప్రతిపాదించిన గ్రీన్ ఫీల్డ్ హైవే గురించి గడ్కరీతో సీఎం చర్చించారు. ఈ హై-స్పీడ్ యాక్సెస్ కంట్రోల్ రోడ్డు అందుబాటులోకి వస్తే రెండు ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని స్పష్టం చేశారు. అమరావతిని నేషనల్ హైవే గ్రిడ్‌లో ఒక మొబిలిటీ కేంద్రంగా, లాజిస్టిక్స్ నోడ్‌గా మార్చడమే తమ లక్ష్యమని సీఎం వెల్లడించారు. ఆర్థిక ప్రగతికి రహదారులే సూచిక దేశంలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ విస్తరణలో నితిన్ గడ్కరీ చేస్తున్న కృషిని చంద్రబాబు ఈ సందర్భంగా కొనియాడారు. ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తోందన్నారు సీఎం. త్వరలో అనకాపల్లి జిల్లాలో ఆర్సీలార్ మిట్టల్‌తో స్టీల్ సిటీ ఏర్పడుతుందని వెల్లడించారు. అల్యూమినియం సిటీ కూడా సిద్ధం చేస్తున్నామన్నారు. మెడికల్ కాలేజ్‌లకు పీపీపీ కింద ఇచ్చామన్న సీఎం.. గతంలోనూ 104, 108లు ప్రైవేట్‌కే ఇచ్చారు కదా? ప్రశ్నించారు. రుషికొండను గుండు కొట్టారని విమర్శించారు. రుషికొండకు రూ.500 కోట్లు ఖర్చు చేశారని.. ఆ సొమ్ములతో మెడికల్ కాలేజ్ కట్టొచ్చన్నారు. వైసీపీ హయాంలో ఏజెన్సీని గంజాయి వనంగా మారిస్తే.. కూటమి ప్రభుత్వం వచ్చి కాఫీవనంగా మార్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు .రహదారుల అభివృద్ధి కేవలం కనెక్టివిటీ మాత్రమే కాకుండా, ప్రాంతాల ఆర్థిక ప్రగతికి బలమైన పునాదులు వేస్తాయని ఆయన అభిప్రాయ పడ్డారు. అమరావతిని జాతీయ రహదారులతో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా అనుసంధానించడం ద్వారా రాజధాని అభివృద్ధి వేగవంతం అవుతుందని సీఎం విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి ఎంతో కీలకమైన ఈ ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని కోరగా, దీనిపై నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు.

# అలిపిరి చెక్ పోస్ట్ వద్ద సెక్యూరిటీ లగేజీ స్కానర్ కోసం టీటీడీకి రూ.38 లక్షలు విరాళం




**తిరుమల :** అలిపిరి చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటు చేయనున్న సెక్యూరిటీ లగేజీ స్కానర్ కోసం ఇండియన్ బ్యాంక్ రూ. 37,97,508 టీటీడీకి విరాళంగా అందించింది. ఈ మేరకు తిరుమల లోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరికి ఇండియన్ బ్యాంక్ ఫీల్డ్ మేనేజర్ ప్రణేశ్ కుమార్ విరాళం డీడీని అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ జోనల్ మేనేజర్ ఎం. సెల్వరాజ్, డిప్యూటీ జోనల్ మేనేజర్ ఇందిరా, తిరుమల బ్రాంచ్ మేనేజర్ రాఘవేంద్ర పాల్గొన్నారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ. 4.31 కోట్లుతిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 4.31 కోట్లు ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు తెలిపారు. నిన్న స్వామివారిని 64,729 మంది భక్తులు దర్శించుకోగా 22,162 మంది తలనీలాలు సమర్పించుకున్నారు.

# పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుంటాం: మంత్రి నాదెండ్ల



**కృష్ణా, డిసెంబర్ 20:** జిల్లాలోని తోట్లవల్లూరు మండలంలో మంత్రి నాదెండ్ల మనోహర్ (శనివారం) పర్యటించారు. పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజాతో కలిసి తోట్లవల్లూరు గ్రామంలోని రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోత కోసి కుప్ప నూర్పుడి చేస్తున్న రైతులు.... కల్లాల్లో ధాన్యం ఆరబోసిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతు సమస్యలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని తెలిపారు. రైతుకు మేలు జరగాలని కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుంటామని.. అవి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 28లక్షల34 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని తెలిపారు.సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎప్పటికప్పుడు రైతాంగ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. రికార్డు స్థాయిలో కృష్ణా జిల్లాలో మొట్టమొదటిసారి 11 ట్రైన్లు పెట్టి ధాన్యం ఇతర జిల్లాలకు తరలించారని తెలిపారు. జిల్లాలో మిల్లుల సామర్థ్యం తక్కువగా ఉండడంతో రాష్ట్రంలో 106 మిల్లుల నిర్వాహకులు కృష్ణాజిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేలా వేసులుబాటు కల్పించామని చెప్పారు. భారీ ఎత్తున జరిగిన ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని రైతాంగాన్ని వివరించాలని ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. ధాన్యం రైతులు ప్రభుత్వానికి అమ్మితే కనీస మద్దతు ధర తప్పక అందుతుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలులో రైతుకు సహాయంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని అన్నారు. 24 గంటల్లోపే విక్రయించిన ధాన్యం నగదును రైతు ఖాతాలో జమ చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# రాష్ట్రంలో.. 97,37,832 ఓటర్ల తొలగింపు

**చెన్నై:** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) తర్వాత విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితా నుండి 97,37,832 మందిని తొలగించినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి అర్చనా పట్నాయక్ పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) ఉత్తర్వుల మేరకు శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేసిన సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.సర్ పనులు ప్రారంభించక ముందు 6,41,14,587 మంది ఓటర్లుండేవారని, ముసాయిదా ఓటరు జాబిదాలో 5,43,76,755 మంది ఉన్నారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 97,37,832 మంది ఓటర్లను తొలగించామని, సర్ ఫారాలు తిరిగి సమర్పించని వారు, కొత్తగా ఓటరు జాబితాలో చేరవచ్చన్నారు. ఇందు కోసం బూత్ కమిటీల ద్వారా రెండు వారాల పాటు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఓటరు జాబితాలో కొత్తగా చేరదలుచుకున్నవారు శుక్రవారం నుండి జనవరి 18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.రాష్ట్రంలో.రాష్ట్రంలో మొత్తం 6కోట్ల41లక్షల 14వేల 587 మంది ఓటర్లలో, 6కోట్ల41లక్షల, 13వేల 773 మందికి దరఖాస్తు ఫారాలు పంపిణీ చేశారు. వాటిలో 6కోట్ల41లక్షల 13వేల 221 ఫారాలు పూర్తిచేసి ఈసీకి సమర్పించారు. ఈ వివరాలతో రూపొందించి విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితాను ఎన్నికల కమిషన్, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, కార్పొరేషన్లు, జిల్లా కలెక్టర్ కార్యాలయ వెబ్‌సైట్‌ల నుండి డౌన్‌లోడ్ చేసి



వీక్షించవచ్చు. ముసాయిదా ఓటరు జాబితాలో చిరునామా మారిన వారు ఫారం 8, కొత్తగా చేరదలిచిన వారు ఫారం 6ను పూర్తిచేసి ఈసీ కోరిన ఆధారాలతో సమర్పించి జనవరి 18వ తేదీలోపు తమ పేర్లు నమోదు చేయించుకోవాలి, ఇక తుది ఓటరు జాబితా ఫిబ్రవరి 17న విడుదలవుతుంది.కాగా.. తెన్‌కాశి జిల్లాలో 1.51లక్షల మంది, వేలూరు జిల్లాలో 2.15లక్షల మంది, కళ్లకురుచ్చి జిల్లా 2.15లక్షల మంది, తంజావూరు జిల్లా 2.06లక్షల మంది, తిరునల్వేలి జిల్లాలో 2.14లక్షల మంది, మైలాడుదురై జిల్లాలో 75.378 మందిని ఓటరు జాబితా నుండి తొలగించారు. అదే విధంగా రాణిపేట 1.40లక్షల మంది, దిండుగల్‌లో 3.20లక్షల మంది, కరూర్ జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో 79,690 మంది, అరియలూరు జిల్లాలో 24,368 మంది ఓటర్లను తొలగించడం గమనార్హం.గ్రేటర్ చెన్నైలో.గ్రేటర్ చెన్నైలో 14.25 లక్షల మంది ఓటర్లను తొలగించారు. ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లులేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారు కొత్తగా ఓటరు జాబితాలో చేరవచ్చని ఈసీ హామీ ఇచ్చింది. నగరంలో ఎస్ఐఆర్ ప్రారంభించక ముందు 40,03694 మంది ఓటర్లుండగా, ముసాయిదా ఓటరు జాబితాలో 25,79,676 మంది మాత్రమే ఉండటం గమనార్హం. పాత ఓటరు జాబితాల నుండి 14,20,018 మందిని తొలగించారు. వీరిలో 1.56లక్షల మంది మరణించినవారు కాగా, ఓటరు జాబితాలో ఉన్న చిరునామాలో లేనివారు 27,328 మంది,అలాగే వలస వెళ్లిన వారు 12,22,164 మంది, రెండు ప్రాంతాల్లో ఓటు హక్కు కలిగివున్న వారు 18,772 మంది అని ఈసీ తెలిపింది. నగరానికి చెందిన ముసాయిదా ఓటరను జాబితాలో 13,31,243 మంది మహిళలున్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న కొళత్తూరు నియోజకవర్గంలో 1.03లక్షల మంది ఓటర్లను తొలగించారు. ప్రస్తుతం 1.86లక్షల మంది ఓటు హక్కు కలిగివున్నారు. అలాగే డిప్యూటీ సీఎం ఉదయనిధి నియోజకవర్గం చేపాక్కం-ట్రిప్లికేన్‌లో 89వేల మందిని ఓటరు జాబితా నుండి తొలగించగా, 1.50లక్షల మంది ఓటర్లున్నారు.

# పెను విషాదం రైలు ప్రమాదంలో 8 ఏనుగులు మృతి



**అస్సాం :** అస్సాంలో పెను విషాదం చోటుచేసుకుంది. ఏనుగుల గుంపును రైలు ఢీకొట్టిన ఘటనలో 8 ఏనుగులు ప్రాణాలు కోల్పోగా.. ఓ ఏనుగు పిల్ల తీవ్రంగా గాయపడింది. (శనివారం) ఉదయం ఈ సంఘటన చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. శనివారం తెల్లవారుజామున 2.17 గంటల సమయంలో అస్సాంలోని హొజాయ్ ప్రాంతంలో ఏనుగుల గుంపు రైలు పట్టాలు దాటుతూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో సాయిరంగ్ - న్యూఢిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు ఆ పట్టాలపై వేగంగా దూసుకువచ్చింది. పట్టాలు దాటుతున్న ఏనుగుల్ని ఢీకొంది. దీంతో 8 ఏనుగులు అక్కడికక్కడే చనిపోయాయి.ఓ ఏనుగు పిల్ల తీవ్రంగా గాయపడింది. గువహటికి 126 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఏనుగులు ఢీకొట్టిన వేగానికి లోకో మోటివ్‌తో పాటు ఐదు కోచులు పట్టాలు తప్పాయి. ఈ ఘటనలో ఎవ్వరికీ ఏమీ కాలేదు. ఇక, సమాచారం అందుకున్న రైల్వే అధికారులు హుటాహుటిన ప్రమాదం జరిగిన చోటుకు వెళ్లారు. సహాయక చర్యలు మొదలుపెట్టారు. రైలు పట్టాలు తప్పటంతో పాటు ఏనుగుల కళేబరాలు చెల్లా చెదురుగా పడిపోవటంతో ఎగువ అస్సాంతో పాటు పలు ఈశాన్య ప్రాంతాలకు సంబంధించిన రైలు సేవలు నిలిచిపోయాయి. ప్రమాదం జరిగిన ప్రాంతం ఎలిఫెంట్ కారిడార్ కాకపోవటంతో ఈ ఘోరం జరిగినట్లు తెలుస్తోంది. పట్టాలపై ఏనుగుల్ని చూసిన లోకో పైలట్ ఎమర్జెన్సీ బ్రేక్స్ వేశాడు. అయినా కూడా దారుణం జరిగిపోయింది. రైలు ఏనుగుల్ని ఢీకొట్టింది.

# సంప్రదాయ వైద్యంతో అనేక ఆరోగ్య సమస్యల పరిష్కారం

**ఢిల్లీ:** సంప్రదాయ వైద్యం ఆధునిక జగతి ఎదుర్కొంటున్న అనేక ఆరోగ్య సమస్యల పరిష్కారానికి సాయపడగలదని ప్రపంచ ఆరోగ్య సంస్థ ( డబ్ల్యూహెచ్ఓ) డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అదనోమ్ తెలిపారు. సైన్స్, సంప్రదాయ వైద్యం ఒకదాన్ని మరొకటి పరిపూర్ణం చేస్తాయని భారత్ ప్రపంచానికి చాటిందని వెల్లడించారు. ఢిల్లీలో సంప్రదాయ వైద్యంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ శుక్రవారం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ లో టెడ్రోస్ అథనామ్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో భారత్ పై ప్రశంసలు కురిపించారు. ఈ సమ్మిట్?లో భారత ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా సహా 100 దేశాలకు చెందిన మంత్రులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు పాల్గొన్నారు. ప్రపంచ స్థాయిలో సాంప్రదాయ వైద్యాన్ని సమర్థించినందుకు ప్రధాని నరేంద్ర మోదీని టెడ్రోస్ అధనోమ్ ప్రశంసించారు. సమకాలీన ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడంలో సాంప్రదాయ వైద్యం తాలుక ఔచిత్యాన్ని హైలైట్ చేశారు. భారత్ అధ్యక్షతన జరిగిన జీ20 సమావేశంలో ప్రధాని మోదీ సంప్రదాయ వైద్యం గురించి అంతర్జాతీయ స్థాయిలో తెలియజేశారని అన్నారు. ఆ పిలుపే ఇప్పుడు సంప్రదాయ వైద్యానికి అపూర్వమైన అంతర్జాతీయ ప్రతిస్పందనను సృష్టించిందని పేర్కొన్నారు. 'ఒకే భూమి, ఒకే ఆరోగ్యం' అనే ప్రధాని మోదీ దార్శనికత సాంప్రదాయ వైద్యం ప్రధాన సూత్రాలతో ఏకీభవిస్తుందని తెలిపారు. 'సంప్రదాయ వైద్యంతో ఆరోగ్య సమస్యలు పరిష్కారం' "సంప్రదాయ వైద్యం నేటి ఆధునిక జగతి ఎదుర్కొంటున్న అనేక ఆరోగ్య సమస్యల పరిష్కారానికి సాయపడుతుంది. అలాగే ఆరోగ్య సంరక్షణకు ఉపయోగపడుతుంది. సంప్రదాయ వైద్యం, ఆవిష్కరణలు కలిసి ముందుకు సాగగలవని భారత్ చూపించింది. ఆధునిక విజ్ఞాన శాస్త్రం, సంప్రదాయ విజ్ఞానం ఒకదాన్ని మరొకటి పరిపూర్ణం చేస్తాయని భారత్ ప్రపంచానికి చాటి చెప్పింది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం ఈ దార్శని కతను ప్రపంచం ముందుకు తీసుకురావడంలో సహాయపడింది. ఢిల్లీ డిక్లరేషన్ ను ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నాను. సాంప్ర దాయ వైద్యం గతానికి సంబంధించినది కాదు. ఆధునిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలకు కేంద్రంగా మారుతున్న ఒక సజీవ, అభివృద్ధి చెందుతున్న శాస్త్రం అని భారత్ స్పష్టంగా నిరూపిం చింది. సాంస్కృతిక వారసత్వం, మేధో సంపత్తిన్ని గౌరవిస్తూ జీవవైవిధ్యం, సాంప్రదాయ వైద్యాన్ని కాపాడటానికి మేము కృషి చేస్తాం" అని టెడ్రోస్ అధనోమ్ వ్యాఖ్యానించారు. భారత్, డబ్ల్యూహెచ్ఓ మధ్య పెరుగుతున్న బంధానికి ప్రతీకగా ఢిల్లీలో కొత్తగా నిర్మించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆగ్నేయాసియా ప్రాంతీయ కార్యాలయ కాంప్లెక్స్ ను ప్రధాని మోదీ శుక్రవారం ప్రారంభించారు. గుజరాత్ లోని జామ్ నగర్ లో డబ్ల్యూహెచ్ఓ గ్లోబల్



సెంటర్ ఫర్ ట్రెడిషనల్ మెడిసిన్ స్థాపించారు. ఈ విషయంపైనా టెడ్రోస్ అధనోమ్ స్పందించారు. ఈ ప్రయత్నాలు సాంప్రదాయ వైద్యాన్ని ఆరోగ్య వ్యవస్థలు, పరిశోధనలతో అనుసంధానించడానికి సహాయపడ్డాయని పేర్కొన్నారు.అలాగే 'డబ్ల్యూహెచ్ఓ గ్లోబల్ సమ్మిట్ ఆన్?ట్రెడిషనల్ మెడిసిన్' శిఖరాగ్ర సమావేశానికి హాజరైన టెడ్రోస్ అధనోమ్?తో మోదీ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ క్రమంలో సాంప్రదాయ వైద్యం తాలుక అపారమైన సామర్థ్యం గురించి టెడ్రోస్ అధనోమ్?కు మోదీ తెలియజేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ మోదీ ఎక్స్ లో పోస్ట్ చేశారు. "డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనోమ్ ఘెబ్రేయేసస్ తో ఫలప్రదమైన చర్చ జరిగింది. సంపూర్ణ ఆరోగ్యం, ఆరోగ్య సంరక్షణను ప్రోత్సహించడంలో సంప్రదాయ వైద్యం తాలుక అపారమైన సామర్థ్యం గురించి మేము చర్చించాం" అని మోదీ ఎక్స్ పోస్ట్?లో పేర్కొన్నారు.ఇదే కార్యక్రమంలో పాల్గొన్న మోదీ సంప్రదాయ వైద్యం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. సంప్రదాయ వైద్యానికి దక్కాల్సిన గుర్తింపు లభించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. విజ్ఞానశాస్త్రం ద్వారా విశ్వాసాన్ని పెంపొందించి, సంప్రదాయ వైద్యం పరిధిని విస్తరించాలని వెల్లడించారు. పరిశోధనల బలోపేతంతో పాటు డిజిటల్ టెక్నాలజీ వినియోగం వల్ల సంప్రదాయ వైద్యానికి మరింత ప్రాచుర్యం లభిస్తుందని స్పష్టం చేశారు. ఆయుర్వేదంలో సమ స్థితిని ఆరోగ్యానికి పర్యాయపదంగా పరిగణిస్తారని అన్నారు.

# గవర్నర్ రవి సంచలన కామెంట్స్



**చెన్నై:** రాష్ట్రం ఆత్మహత్యలకు రాజధానిగా మారుతోందని, జాతీయ నేరగణాంకాలను బట్టి ప్రతియేటా ఈ రాష్ట్రంలో 20 వేల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని గవర్నర్ ఆర్ఎన్ రవి( ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయిలో జాతి,, మత విద్వేషాల కారణంగా పలు యుద్ధాలు జరుగుతున్నాయని, మానవులు మానసిక ఒత్తిడుల కారణంగా, వేర్పాటువాదంవల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నా రు. కోయంబత్తూరులోని ఓ ప్రైవేటు కళాశాలలో శుక్రవారం ఉదయం 'సింధూ సరస్వతి నాగరికత మహానాడు' ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రోజుకు 65 మంది చొప్పున ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు.ఆత్మహత్యలను నిరోధించడానికి మానవుల జీవితాలను మెరుగుపరచడంతోపాటు దేశ సంస్కృతీ సంప్రదయాలు, ఆచరిస్తున్న సిద్ధాంతాలు గురించి ఎలుగెత్తి చాటాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్యులు, ద్రావిడులని ప్రజల్లో విబేధాలను సృష్టించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, వారిప్రయత్నాలు ఎన్నటికీ సఫలం కావని, కారణం వారి వద్ద అసత్యాలతో ఆచరణకు సాధ్యం కాని సిద్ధాంతాలే ఉన్నాయని గవర్నర్ చెప్పారు.

# పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ దంపతులకు 17 ఏళ్ల జైలు శిక్ష



**పాకిస్థాన్ :** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అతని భార్య బుష్రా బీబీ(కు ఊహించని షాక్ తగిలింది. తోషఖానా - 2 అవినీతి కేసులో ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ప్రత్యేక కోర్టు ఇమ్రాన్ ఖాన్ దంపతులకు 17 ఏళ్లు జైలు శిక్ష విధిస్తూ శనివారం తీర్పునిచ్చింది. ప్రస్తుతం ఇమ్రాన్ ఖాన్ ఉన్న రావల్పిండిలోని అడియాలా జైలోనే విచారణ జరిపిన న్యాయస్థానం ఈ తీర్పులు వెలువరించడం గమనార్హం. 2021 మే నెలలో సౌదీలో ఇమ్రాన్ పర్యటించారు. 2021 మే నెలలో సౌదీ అరేబియా పర్యటించిన సందర్భంగా యువరాజు ఇమ్రాన్ ఖాన్ దంపతులకు ఖరీదైన 'బల్గరి' నగల సెట్ ను బహుమతి()గా అందజేశారు.ప్రభుత్వ ఖాజానాకు (తోషఖానా)కు అప్పగించకుండా ఇమ్రాన్ అతని భార్య బుష్రా సొంత ప్రయోజనం కోసం తక్కువ ధరకు విక్రయించినట్లు వచ్చిన ఆరోపణపై కేసు నమోదైంది. ఈ కేసును విచారించిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి షారుఖ్ అర్జు మంద్ ఈ సంచలన తీర్పు ప్రకటించారు. ప్రధాని హూదాలో ఉంటూ నమ్మకద్రోహానికి పాల్పడి నందుకు పాకిస్థాన్ పీనల్ కోడ్ సెక్షన్ 409 కింద 10 ఏళ్లు కఠిన శిక్ష, అవినీతి నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద 7 ఏళ్లు సాధారణ శిక్ష విధించారు. అంతేకాదు దంపతులకు చెరో రూ.16.4 మిలియన్ జరిమానా కూడా విధించారు. ఈ తీర్పుతో ఇమ్రాన్ ఖాన్ మరో పదేళ్ల వరకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం పోయింది.ఈ తీర్పును హై కోర్టులో సవాలు చేస్తామని ఇమ్రాన్ ఖాన్ తరుపు న్యాయవాది తెలిపారు.

# హిందూ వ్యక్తి హత్యపై బంగ్లాదేశ్ సీరియస్

**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్‌లో అరాచక శక్తులు రెచ్చిపోతున్నాయి. మతపరమైన ఆరోపణల సాకుతో సామాన్యులపై జరుగుతున్న దాడులు ఆ దేశ ప్రతిష్ఠను అంతర్జాతీయంగా దిగజార్చుతున్నాయి. ఇటీవల 25 ఏళ్ల దీపూ చంద్రదాస్ అనే హిందూ యువకుడిని "ఇస్లాంకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశాడన్న" నెపంతో నిరసనకారులు క్రూరంగా కొట్టి చంపిన ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ అమానుష కాండపై ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమ వ్వడంతో.. ఎట్టకేలకు యూనస్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.ఏడుగురి అరెస్ట్.. ప్రభుత్వం సీరియస్ దీపూ చంద్రదాస్ హత్య కేసులో ఇప్పటి వరకు ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రధాన సలహాదారు అధికారికంగా ప్రకటించారు. "మా పాలనలో మూక దాడులకు తావులేదు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న వారికి కఠిన శిక్షలు తప్పవు" అని ఆయన హెచ్చరించారు. అల్లర్లపై దర్యాప్తు చేసేందుకు ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేశామని,




ప్రజలందరూ సంయమనం పాటించాలని కోరారు. అయితే క్షేత్రస్థాయిలో హిందువులపై జరుగుతున్న దాడులు ఇంకా ఆందోళన కలిగిస్తూనే ఉన్నాయి.భారతీయులకు హైకమిషన్ అప్రమత్తతబంగ్లాదేశ్‌లో పరిస్థితులు ఇంకా అదుపులోకి రాకపోవడంతో అక్కడి భారత హైకమిషన్ కీలక సూచనలు చేసింది. బంగ్లాదేశ్‌లో నివసిస్తున్న భారతీయ పౌరులు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని హెచ్చరించింది. స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మరోవైపు విద్యార్థుల ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన యువనేత షరీఫ్ ఉస్మాన్ హాదీ మృతితో రాజధాని ఢాకాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. శనివారం ఆయన అంత్యక్రియల సందర్భంగా భారీ ఎత్తున నిరసనకారులు గుమిగూడారు.ఇదీ చూడండి: బంగ్లాదేశ్‌లో హిందూ నేత కిడ్నాప్, దారుణ హత్య.. తీవ్రంగా స్పందించిన భారత్

# మేమిద్దరం వెళ్తాం ఢిల్లీ పర్యటనపై డీకే

**బెంగళూరు:** అధికార మార్పిడి అంశంపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య అంతరం పెరుగుతోందంటూ ఊహాగానాలు వెలువడుతున్న నేపథ్యంలో డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చర్చల కోసం ఎప్పుడు పిలిచేది కాంగ్రెస్ అధిష్ఠానం తమ ఇద్దరికీ చెప్పిందని అన్నారు. అధిష్ఠానం ఎప్పుడు పిలిస్తే అప్పుడు ఇద్దరూ వెళ్తామని తెలిపారు.పార్టీ అధిష్ఠానాన్ని కలిసేందుకు ఇద్దరు నేతలు వెళ్లే అవకాశం ఉందా అని అడిగినప్పుడు డీకే నవ్వుతూ సమాధానమిచ్చారు. మీడియాకు తప్పనిసరిగా చెబుతానని, ఏదీ దాచిపెట్టనని అన్నారు. సరైన సమయంలో ఢిల్లీకి పిలుస్తామని అధిష్ఠానం పెద్దలు తమ ఇద్దరికి ఫోన్ చేసి చెప్పారని, పిలుపు ఎప్పుడు వస్తే అప్పుడు ఇద్దరూ వెళ్తామని తెలిపారు. ముఖ్యమంత్రి పదవిలో తాను కొనసాగుతానని అసెంబ్లీలో సిద్ధరామయ్య తాజాగా ప్రకటించిన నేపథ్యంలో డీకే ఈ వ్యాఖ్యలు చేశారు.ఉత్తర కర్ణాటక అభివృద్ధి పనుల అంశంపై సిద్ధరామయ్య శుక్రవారంనాడు అసెంబ్లీలో మాట్లాడుతూ, తన పదవీకాలం రెండున్నరేళ్లకే పరిమితమని తాను ఎప్పుడూ చెప్పలేదని అన్నారు. అధిష్ఠానం తనను ఐదేళ్లూ పదవిలో కొనసాగిస్తుందని అనుకుంటున్నట్టు చెప్పారు. 'మీ హయాంలో నార్త్ కర్ణాటకకు ఇచ్చిన హామీలు నెరవేరుతాయా?' అని బీజేపీ ఎమ్మెల్యే ఒకరు అడిగిన ప్రశ్నకు స్పందనగా సీఎం ఈ



సమాధానం ఇచ్చారు.సీఎం పదవిపై సిద్ధరామయ్య క్లారిటీ ఇచ్చారు. ఇదే సమయంలో డీకే శివకుమార్ పుణ్యక్షేత్రాలను సందర్శించడం అందరి దృష్టిని ఆకర్షించింది. అమావాస్య వేళ అమ్మవారి ఆలయాలను డీకే శివకుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా సీఎం పదవిపై సిద్దరామయ్య వ్యాఖ్యలపై స్పందించారు డీకే శివకుమార్. తనకు , సిద్దరామయ్యకు మధ్య ఎలాంటి అభిప్రాయభేదాలు లేవన్నారు.కర్ణాటకలో కాంగ్రెస్ వ్యవహారాలపై బీజేపీ తీవ్రంగా మండిపడింది. సిద్దరామయ్య , డీకే శివకుమార్ ఆధిపత్య పోరుతో కర్ణాటకలో అభివృద్ధి కుంటుపడిందన్నారు కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి. కర్నాటక వ్యవహారాలపై కాంగ్రెస్ హైకమాండ్ పట్టు కోల్పోయింది అన్నారు. అందుకే సిద్దరామయ్య రోజుకో తీరుగా మాట్లాడుతున్నారని అన్నారు. "కాంగ్రెస్ దగ్గర ఇప్పుడు కమాండ్ లేదు. కమాండ్ లేనప్పుడు నిర్ణయం రాదు. తానే సీఎం అవుతానని డీకే శివకుమార్ చెబుతారు.. నవంబర్ , డిసెంబర్ లోనే పగ్గాలు చేపట్టాలి.. కాని కాస్త ఆలస్యమయ్యిందని చెబుతారు. ఇద్దరు కలిసి బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ చేస్తారు.. ఎలాంటి అభిప్రాయభేదాలు లేవని అంటారు. హైకమాండ్ దగ్గర చెప్పడానికి ఏమి లేదు" అని ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. అధిష్ఠానం తన వైపే ఉందని అనుకుంటున్నానని, అయితే పార్టీ పెద్దలు ఏ నిర్ణయం తీసుకున్నా తాను కట్టుబడి ఉంటానని చెప్పారు.కాగా, పలువురు నాగసాధువులు శనివారంనాడు డీకే నివాసానికి వచ్చి ఆశీస్సులు ఇచ్చారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రిగా కూడా ఉన్న డీకే మంగళవారంనాడు పలువురు కేంద్ర మంత్రులను కలుసుకునేందుకు ఢిల్లీ వెళ్తున్నారు. నదుల అనుసంధానం విషయంలో కేంద్ర ప్రభుత్వ జలవనరుల శాఖ తమను పిలిచినట్టు డీకే తెలిపారు. మహదయి, కృష్ణ వాటర్ అవార్డ్, మేకేదాటు, ఎగువ భద్ర ప్రాజెక్టులకు సంబంధించి చర్చించనున్నట్టు చెప్పారు.

# డాక్టర్లు స్వేచ్ఛగా విదేశాలకు వెళ్లవచ్చు




**లక్నో:** దేశంలో వైద్య సౌకర్యాలు సరిగా లేవని యువ డాక్టర్లు ఇక ఫిర్యాదు చేయరాదు అని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా అన్నారు. దేశంలో ఉన్న వనరులను, సంస్థలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విదేశాలకు వెళ్లాలనుకుంటున్న యువ డాక్టర్లు స్వేచ్ఛగా వెళ్లవచ్చు అని, కానీ విదేశాలకు వెళ్లే నెపంతో దేశంలో వైద్య సౌకర్యాలు సరిగా లేవని నిందలు మోపరాదు అని మంత్రి నడ్డా పేర్కొన్నారు. లక్నోలో కింగ్ జార్జి మెడికల్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విదేశాలకు వెళ్లే యువ డాక్టర్లు స్వేచ్ఛగా వెళ్లవచ్చు అని, కానీ భారత్‌లో సదుపాయాలు లేవని నిందలు చేయవద్దు అన్నారు. ఇక్కడ ఉన్న సంస్థలను, సదుపాయాల్ని వాడుకోవాలన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో దేశ వైద్య వ్యవస్థ పూర్తిగా మారిందన్నారు. దేశంలో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సంస్థల సంఖ్య ఇప్పుడు 23కు పెరిగిందన్నారు.

ఆదివారం,
డిసెంబర్ 21, 2025
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# గ్రామాల బలోపేతం లక్ష్యం కావాలి !




తెలంగాణ పంచాయితీ ఎన్నికలు ముగిసాయి. ఈ ఎన్నికలతోనే ఇంకా అయిపోలేదు. ముమ్ముందు మరోమారు ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు జరగాల్సి ఉంది. నిజానికి అన్నీ కలిపి ఒకే దఫాలో నిర్వహించి ఉంటే ఖర్చులు కలిసి వచ్చేవి. జమిలిగా నిర్వహించడం ద్వారా ఖర్చులు తగ్గించుకోవచ్చు. కానీ అలా జరగడం ఏ పార్టీకి ఇష్టం లేదు. అలా జరిగివుంటే ఖాజానాపై భారం తగ్గేది. కానీ రాజకీయ పార్టీలకు ముఖ్యంగా అధికార పార్టీకి వరుస ఎన్నికలు జరపడం ఇష్టం. ఎన్నికలు జరిపి పాలకవర్గాలను ఎన్నిక చేయడం ముఖ్యం కాదు. ఎన్నికల్లో తమవారిని ఎన్నుకోవడం వీరికి ముఖ్యం. ఎవరు అధికారంలో ఉన్నా ఇదే చేస్తారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే చేసింది. అప్పుల్లో కూరుకు పోయిన రాష్ట్రం అప్పుల నుంచి బయటపే అవకాశాలను వదులు కుంటుందనడానికి ఇదో నిరద్శనం. ఒకే విడతలో ఎన్నికల నిర్వహణ వల్ల అటు ప్రజలకు, ఇటు అధికారులకు కలసి వచ్చేది. కానీ ఇప్పుడు మళ్లీ మండల, జడ్పీ ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. మొత్తంగా ఇటీవలి పంచాయితీ ఎన్నికల్లో ప్రజల తీర్పు ఎలా ఉన్నా ఓటేయడానికి భారీగా తరలి వచ్చారు. దీంతో దాదాపు కొన్నిచోట్ల 90శాతం కూడా ఓటింగ్ దాటింది. ప్రజలు కూడా తెలివి మీరారు. అందరి వద్దా డబ్బులు తీసుకుని వేయాల్సిన వారికి ఓటేశారు. నిలదీస్తే ఒట్లు పెట్టుకుని పక్కకు జరిగారు. మీకూ ఓటేశామని బాసలు చేశారు. కొందరు ఓటమిని తట్టుకోలేక తమ డబ్బులు వాపస్ ఇవ్వాలని ఊరంతా తిరిగారు. ప్రజలు మాత్రం ఎవరి వద్ద డబ్బులు తీసుకున్నా...తాము కోరుకున్న వారికే ఓటు వేసి తీర్పునిచ్చారు. అయితే అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉండడంతో సహజంగానే కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వారికే ఎక్కువ ఓట్లు పడ్డాయి. ఎక్కువమంది వారే గెలిచారు. రాష్ట్రంలో తాజాగా ముగిసిన మూడు దశల స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఫలితాలనే వెల్లడించాయి. ఇవి కేవలం రాజకీయ గెలుపోటముల లెక్కలుగానే చూడాలి. ఓ రకంగా చెప్పాలంటే పార్టీ, అభ్యర్థి, డబ్బులు ఈ మూడూ ఎన్నికల్లో ప్రభావితం చేశాయి. తెలంగాణ సామాన్య ప్రజాజీవన ప్రమాణంపై ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు అని చెప్పడానికి లేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు పొందిన సర్పంచ్ అభ్యర్థులు సుమారు 7 వేల పంచాయతీల్లో విజయం సాధించడం ఇందుకు నిదర్శనం. గతంలో ఎప్పుడూ లేనంతగా పంచాయితీల్లో డబ్బులు వెదజల్లారు. ఒక్కో గ్రామంలో 50లక్షల వరకు ఖర్చు పెట్టిన వారు ఉన్నారు. ఈ ప్రజా తీర్పు ఫలితాల్లోనే కాదు, ఎన్నికల పక్రియలోనూ ప్రతిబింబించింది. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ గుర్తులతో జరగవు. అయినా జనం డబ్బులకే ఓటేశారు. ఎందుకంటే ఎప్పుడూ లేని విధంగా గ్రామాల్లో కూడా సర్పంచ్ అభ్యర్థులు సొంత మేనిఫెస్టోనే ప్రచారం చేశారు. అయితే ఓటును సద్వినియోగం చేసుకోవాలన్న ప్రజాస్వామ్య ఆకాంక్ష ప్రజల్లో కనిపించింది. పార్టీ గుర్తులు లేకుండా జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏడు వేల పంచాయతీల్లో గెలవడం కారణంగా ఇక పంచాయితీలను బలోపేతం చేయడం ద్వారా ప్రజా తీర్పును గౌరవించాలి. పంచాయితీలు ఆర్థికంగా బలపడేలా చేయాలి. ప్రజలు పార్టీ గుర్తుకు కాదు, పాలనకు ఓటు వేశారు. స్థానిక సంస్థలు అధికార విస్తరణకు కాదు, ప్రజల స్వయం పాలనకు వేదికలని గుర్తించాలి. ఇకపోతే ఎన్నికల్లో అనేక అంశాలు ప్రభావం చూపుతాయి. అది అధికార పార్టీకి ఎప్పుడూ అనుకూలంగా ఉంటుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేస్తోన్న ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు కూడా ఓటర్లపై ప్రభావం చూపి ఉంటాయి. . ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్లు, ఉచిత విద్యుత్... వంటివి మహిళలను ప్రభావితం చేసే పథకాలు. అందువల్ల ఈ ఎన్నికల్లో మహిళలు అత్యదికంగా ఓటేశారు. గృహజ్యోతి, ఉద్యోగ భర్తీలు వంటి ప్రచారాలు కూడా కలసి వచ్చాయి. రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్ వంటివి అన్నదాతలో కొంత ధైర్యాన్ని నింపి ఉంటాయి. పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ వంటివి కూడా ప్రభావం చూపాయి. రేషన్ బియ్యం అంటే ముక్కిన బియ్యం కాకుండా కిలో రూపాయికే సన్నబియ్యం ఇవ్వడం కూడా కలసి వచ్చింది. అయితే ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటానే హెచ్చుగా ఉన్నా, సామాన్య ప్రజలకు ఇది బోధపడదు. నిజానికి నీళ్లు, నియామకాలు అన్న ట్యాగ్ లైన్‌తో ఏర్పడ్డ తెలంగాణ మరోమారు వంచనకు గురయ్యింది. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో పెరిగిన అప్పులు, పెండింగ్ ప్రాజెక్టులు... ఈ భారాన్ని నేటి ప్రభుత్వం మోస్తూనే ఉంది. అలాగని ఈ ప్రభుత్వం కూడా అప్పులు చేయకుండా మడికట్టుకుని కూర్చో లేదు. ఉచిత పథకాలను రద్దు చేస్తే ఎక్కడ ఉద్యోగం ఊడుతుందో అన్న భయంతో ఉచితాలకే పెద్దపీట వేస్తున్నారు. దీంతో అప్పుల భారం మరింత పెరుగుతూ పోతోంది. నేడు ప్రతి గ్రామం ప్రగతి పథంలో నడవాలంటే పంచాయితీలు బలపడాలి. పంచాయితీల్లో పన్నుల వసూళ్లపైనే కాకుండా స్వయం సమృద్ధి సాధించేలా పాలన సాగించాలి. గ్రామపాలనకు అర్థం మారాలి. సర్పంచ్‌లు కేంద్రంగా కార్యకలాపాలు సాగాలి. ధాన్యం సేకరణ మొదలు, నీటి సరఫరా, విద్యుత్ వినియోగం, ఉచిత విద్యుత్‌పై అజమాయిషీ వంటి అనేక విషయాలు గ్రామ సర్పంచ్‌లకు తెలిసేలా జరగాలి. అభివృద్ధి సంక్షేమంలో వారిని బాధ్యులను చేయడం ద్వారా గ్రామ స్వరాజ్యానికి పునాది వేయాలి.

---

# నల్లగొండలో ఎమ్మెల్యేలు సరిగా పనిచేయలేదా

## స్థానిక ఎన్నికల్లో ఎమ్మెల్యేలో సమన్వయ లోపం

## రాజగోపాల్ రెడ్డి తీరుపై మరోమారు చర్చ



**నల్లగొండ,డిసెంబర్20:** పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ బాగా దెబ్బతిన్న జిల్లాల్లో నల్లగొండ కూడా ఉంది. ఇక్కడి ఎమ్మెల్యలే÷-లో అనైక్యత ఫలితాలపై తీవ్ర ప్రభావం చూపింది. ఎవరికి వారే అన్న చందంగా సాగడంతో ఈ జిల్లాల్లో అనేక గ్రామాలను కాంగ్రెస్ కోల్పోయింది. ఇద్దరు మంత్రులు ఉన్నా పట్టుదలగా పనిచేసినట్లుగా కనిపించలేదు. ఇదే విషయమై పిసిసి భేటీలో చర్చించారు. రెబల్‌గా ఉంటున్న రాజగోపాల్ రెడ్డి కూడా సరిగా పనిచేయలేకపోయారు. ఆయన మంత్రిపదవిపై ఆశపెట్టుకుని రాకపోయేసరికి సైలెంట్ అయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కొరకరాని కొయ్యగా మారారని పార్టీలో ప్రచారం ఉంది. మంత్రివర్గంలోకి తీసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆదేశించినా తీసుకోలేదని ఆయన సన్నిహితులు వాపోతున్నారు. ఆయనకు మనం మంత్రి పదవి హామీ ఇచ్చారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలప్పుడు పార్టీ గెలుపునకు సహకరించారు' అని రాహుల్ గుర్తుచేసినట్టు సమాచారం. సామాజిక సమీకరణాలను సమీక్షించి, వీలైనంత త్వరలో రాజగోపాల్‌రెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌కు రాహుల్ సూచించినట్టు తెలిసింది. రెండో పర్యాయం జరిగిన మంత్రివర్గ విస్తరణలో తనకు బెర్తు ఖాయమని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భావించారు. ఆ మేరకు కాంగ్రెస్ అధిష్టానం నుంచి సంకేతాలు అందటంతో ఆయన సన్నిహితులు ప్లెక్సీలు, దండలు, బ్యాండ్‌బాజాలు సిద్ధం చేసుకున్నారు. కానీ అదే సమయంలో ఆ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి అడ్డు తగులుతూ.. రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలకు మంత్రి పదవి ఇవ్వాలంటూ కాంగ్రెస్ అధిష్ఠానానికి లేఖ రాశారు. తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకునే కుట్రలో భాగంగానే సీఎం రేవంత్‌రెడ్డి ఈ లేఖ రాయించారని రాజగోపాల్‌రెడ్డి అనేక సందర్భాల్లో తన సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తంచేసినట్టు తెలిసింది. ఇక అప్పటినుంచి ఆయన నేరుగా సీఎం రేవంత్‌రెడ్డికి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పదునైన విమర్శలు చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో పెద్దగా పనిచేయలేదన్న ప్రచారం కూడా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డిపై రాజగోపాల్‌రెడ్డి నిరంతరం విమర్శనాస్త్రాలు సంధిస్తున్న నేపథ్యంలో సీఎం సన్నిహితవర్గం రంగంలోకి దిగింది. రాజగోపాల్‌పై భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. రాజగోపాల్‌రెడ్డి సీఎంకు వ్యతిరేకంగా మాట్లాడిన ఆడియోలు, వీడియో క్లిప్పింగులు, పత్రికా వార్తలను సేకరించి ఏఐసీసీకి పంపినట్టు సమాచారం. తమకు అనుకూలంగా ఉన్న ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ద్వారా రాజగోపాల్‌రెడ్డి మీద క్రమశిక్షణ చర్యలకు ఒత్తిడి చేయించినట్టు తెలిసింది. మంత్రిపదవి విషయంలో ఇప్పటికే వారి కుటుంబం నుంచి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రివర్గంలో ఉన్నారని, ఉమ్మడి నల్లగొండలో ఇద్దరు రెడ్డి సామాజికవర్గానికి చెందిన నేతలే క్యాబినెట్‌లో ఉన్నారని కేసీ వివరించినట్టు సమాచారం. సామాజికవర్గాలను సమీక్షించి రాజగోపాల్‌రెడ్డిని సర్దుబాటు చేయాలని, తెలంగాణ నాయకత్వంతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని రాహుల్‌గాంధీ సూచించినట్టు తెలిసింది. దీంతో ఈ విషయంలో ఇంకా ఎటూ తేల్చలేకపోతున్నారని సమాచారం

---

# సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీతో సంకటం

## గందరగోళంలో అమెరికాలో పనిచేస్తున్న ఉద్యోగులు

## అమెరికాను వీడి వెళ్లొద్దని గూగుల్ అడ్వయిజరీ




**న్యూయార్క్,డిసెంబర్20:** అమెరికా తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ ఇప్పుడ కలకలం సృష్టిస్తోంది. ఈ కారణంగా చాలామంది దరఖాస్తుదారుల వీసా అపాయింట్‌మెంట్లు 2026 అక్టోబరు నెలాఖరుకు వాయిదా పడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రముఖ టెక్ కంపెనీ గూగుల్ కొందరు ఉద్యోగులను హెచ్చరించింది. అమెరికాను వీడి బయటకువెళ్లొద్దని అడ్వైజరీ జారీ చేసినట్లు ఈ మేరకు ఆంగ్ల మీడియా కథనం పేర్కొంది. అమెరికాకు తిరిగి రావడానికి వీసా స్టాంపింగ్ అవసరమయ్యే ఉద్యోగులు నెలలపాటు ఎదురుచూడాల్సి వస్తుందని గూగుల్ న్యాయనిపుణులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో యూఎస్ వీసాలపై ఉన్న సిబ్బంది అంతర్జాతీయ ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈమేరకు యాజమాన్యం సిబ్బందికి మెయిల్ పంపింది. డిసెంబరు 15వ తేదీ నుంచి హెచ్1బీ, హెచ్4 వీసా దరఖాస్తుదారులకు సోషల్ వెట్టింగ్‌ను అమెరికా ప్రారంభించిన సంగతి తెలిసిందే. దాంతో వీసా అపాయింట్‌మెంట్లలో జాప్యం ఎదురవుతోంది. ఎఫ్,జే,ఎం వంటి వీసాల పైనా ఈ ప్రభావం ఉంటుందని గూగుల్ నిపుణులు పేర్కొన్నారు. ఇప్పటికే అమెరికా వెలుపల ఉన్నవారి విషయంలో మాత్రం ఎలాంటి సూచనలు చేయలేదు. కాగా.. కొత్త వెట్టింగ్ విధానం వల్ల వీసా ఇంటర్వ్యూలను వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చికి రీషెడ్యూల్ చేసినట్లు ఇటీవల అమెరికా ఎంబసీ అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే ఈ పక్రియ మరింత ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. వీరి ఇంటర్వ్యూ తేదీలను ఇప్పుడు అక్టోబరు నెలకు వాయిదా వేసినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను క్షుణ్ణంగా స్క్రీనింగ్ చేసేందుకు అదనపు సమయం పడుతోందని, అందువల్లే ఇంటర్వ్యూలను వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధికారులు చెబుతున్నారు. దీంతో దరఖాస్తుదారుల పరిస్థితి గందరగోళంలో పడింది. ఇప్పటికే అమెరికాలో ఉద్యోగాలు సాధించి.. ప్రయాణాల కోసం టికెట్లు బుక్ చేసుకున్నవారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో గూగుల్ అడ్వయిజరీ దీనిని సమర్థించేలా ఉంది. దీంతో వచ్చే ఏడాది వరకు ఉద్యోగులకు కష్టాలు తప్పేలా లేవు.

---



# అమెరికా సిబ్బందిపై దాడికి ప్రతీకారం

## ఇస్లామిక్ టెర్రరిస్టులపై అమెరికా దాడి

**న్యూయార్క్,డిసెంబర్20:** సిరియాలోని ఇస్లామిక్ స్టేట్ స్థావరాలను అమెరికా టార్గెట్ చేసింది. ఆ స్థావరాలపై అమెరికా సైన్యం వైమానిక దాడలు చేసింది. ఇటీవల అమెరికా సిబ్బందిపై సిరియా దాడి చేసిన నేపథ్యంలో ప్రతీకార దాడులకు పాల్పడినట్లు ఓ అధికారి తెలిపారు. అనుమానిత ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు సిరియాలో ఉన్న అమెరికా సైనిక సిబ్బందిపై దాడి చేశారని, దానికి ప్రతీకారం తీర్చుకుంటామని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల వెల్లడించారు. ఐఎస్ఐఎస్ ఫైటర్లు, ఇన్‌ఫ్రాస్టక్చర్, ఆయుధ కేంద్రాలను టార్గెట్ చేసినట్లు అమెరికా డిఫెన్స్ మంత్రి పీట్ హెగ్‌సేత్ తెలిపారు. ఆపరేషన్ హాక్‌ఐలో భాగంగా ఆ దాడి జరిగినట్లు ఆయన చెప్పారు. ఇదేమీ యుద్ధం కాదు అని, ఇది కేవలం ప్రతీకారం మాత్రమే అని ఆయన అన్నారు. మా శత్రువులను వేటాడామని, వాళ్లను చంపేశామని అన్నారు. ఈ దాడుల పక్రియ కొనసాగుతుంద న్నారు. సెంట్రల్ సిరియాలో ఉన్న ఇస్లామిక్ స్టేట్‌కు చెందిన అనేక టార్గెట్లను ధ్వంసం చేసినట్లు ఇద్దరు అమెరికా అధికారులు పేర్కొన్నారు. సెంట్రల్ సిరియాలోని పల్మైరాలోఉన్న దళాలపై జరిపిన దాడుల్లో ఇద్దరు అమెరికా సైనికులు, ఓ ఇంటర్‌ప్రిటర్ మరణించారు. అమెరికా దళాలకు చెందిన సుమారు వెయ్యి మంది సైనికులు ఇంకా సిరియాలోనే ఉన్నారు.

---

# తిరుమలలో అధ్యయనోత్సవాలు



**తిరుమల,డిసెంబర్20:**

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో 25 రోజుల పాటు అధ్యయనోత్సవాలు జరుగనున్నాయి. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు రంగనాయకుల మండపంలో అధ్యయనోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా స్వామివారి ప్రాశస్త్యంపై 12 మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీవైష్ణవ జియ్యంగార్లు గోష్ఠిగానం చేస్తారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఇతర అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టీ20 వరల్డ్‌కప్‌నకు భారత్ జట్టు ప్రకటన








టీ20 వరల్డ్‌కప్‌కు భారత జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా టోర్నీలో జట్టును నడిపించనున్నాడు. ఈ జట్టుకు ఆల్?రౌండర్ అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అయితే వైస్?కెప్టెన్ శుభ్‌మన్ గిల్?కు సెలక్టర్లు షాకిచ్చారు. అతడిని ఈ టోర్నీకి ఎంపిక చేయలేదు. అటు యశస్వీ జైస్వాల్?కు కూడా నిరాశే మిగిలింది. ఈసారి ఇషాన్ కిషన్?కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. చాలా కాలంగా జట్టుకు దూరంగా ఉన్న ఇషాన్?ను ఈ జట్టులో స్థానం దక్కించుకున్నాడు. ఇషాన్ 2023లో చివరిసారిగా అంతర్జాతీయ మ్యాచ్? ఆడాడు. ఆ తర్వాత దాదాపు రెండేళ్లు టీమ్‌ఇండియా జట్టుకు ఎంపిక కాలేదు.టీమ్‌ఇండియా వరల్డ్?కప్ జట్టు – అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), సంజు శాంసన్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబె, అక్షర్ పటేల్ ( వైస్ కెప్టెన్), రింకు సింగ్, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, ఇషాన్ కిషన్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తికాగా, ఈ టోర్నీ వచ్చే ఏడాది ఫిబ్రవరి 07న ప్రారంభం కానుంది. ఈ పొట్టి టోర్నీకి భారత్– శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. ఫైనల్? మ్యాచ్ మార్చి 8న జరగనుంది. టీమ్‌ఇండియా తన తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న %ఖూూ%తో ఆడనుంది.

# విజయ్ హజారే ట్రోఫీకి రోహిత్ శర్మ సై



టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ విజయ్ హజారే ట్రోఫీలో ఆడనున్నాడు. ఇప్పటికే ఈ టోర్నీలో ఆడటానికి విరాట్ కోహ్లీ కూడా సుముఖంగా ఉన్న విషయం తెలిసిందే. ఈ నెల 24 నుంచి దేశవాళీ టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ ప్రారంభం కానుంది. ఇందులో ముంబై తరఫున హిట్‌మ్యాన్(%=శీష్ట్రఞ్ ాష్ఘుతీఝు%) రెండు మ్యాచుల్లో ఆడనున్నట్లు సమాచారం. సూర్య కుమార్ యాదవ్, యశస్వి జైస్వాల్, అజింక్య రహానే, శివమ్ దూబె తదితరులు ప్రారంభ మ్యాచులకు గైర్హాజరు కానున్నారు.'యశస్వి, దూబె, రహానే తొలి రెండు మ్యాచులకు ముంబై జట్టులో ఉండరు. సెలక్షన్ ప్యానల్ యువ క్రికెటర్లకు అవకాశం ఇవ్వనుంది. యశస్వి అజీర్తి సమస్యలతో బాధ పడుతున్నాడు. ప్రస్తుతం అతడు చికిత్స తీసుకుంటున్నాడు' అని ముంబై చీఫ్ సెలక్టర్ సంజయ్ పాటిల్ తెలిపారు. ముంబై జట్టు గ్రూప్ సిలో ఉంది. దీంతో పాటు పంజాబ్, ఉత్తరాఖండ్, సిక్కిం, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, గోవా, హిమాచల్ ప్రదేశ్ ఈ గ్రూపులోనే ఉన్నాయి. డిసెంబర్ 24న ముంబై తన తొలి మ్యాచును సిక్కింతో ఆడనుంది.పంత్ కెప్టెన్సీలో కోహ్లీ.మరోవైపు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఢిల్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఈ జట్టుకు టెస్ట్ టీమ్ వైస్ కెప్టెన్ రిషభ్ పంత్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ మ్యాచులు డిసెంబర్ 24 నుంచి జనవరి 8 వరకు అహ్మదాబాద్, రాజ్‌కోట్, జైపూర్ వేదికగా జరగనున్నాయి. నాకౌట్ మ్యాచులను జనవరి 12 నుంచి జనవరి 18 వరకు సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్స్ బెంగళూరు మైదానంలో నిర్వహించనున్నారు.

# నేను కోలుకుంటున్నా త్వరలోనే మైదానంలోకి వస్తా: యశస్వి జైస్వాల్



సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025లో ముంబై, రాజస్థాన్ మ్యాచ్ సమయంలో స్టార్ ప్లేయర్ యశస్వి జైస్వాల్ ఉదర సంబంధ సమస్య ఎదుర్కొన్న విషయం తెలిసిందే. దీంతో అతడిని ముంబైలోని ఆదిత్య బిర్లా హాస్పిటల్‌లో చేర్చారు. రెండు రోజుల్లో రెండు కిలోల వరకు బరువు తగ్గినట్లు, వైద్యులు 10 రోజుల వరకు విశ్రాంతి సూచించినట్లు వార్తలు తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో తన హెల్త్ అప్‌డేట్‌పై యశస్వి( స్పందించాడు. సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టాడు.'నా ఆరోగ్యం కుదుట పడాలని కోరుకుంటున్న అందరికీ ధన్యవాదాలు. నేను కోలుకుంటున్నా. ప్రస్తుతం నా ఆరోగ్య పరిస్థితి మెరుగ్గానే ఉంది. నన్ను జాగ్రత్తగా చూసుకుంటూ చికిత్స అందిస్తున్న వైద్యులకు నా కృతజ్ఞతలు. త్వరలోనే మళ్లీ మైదానంలోకి రావాలని ఎదురుచూస్తున్నా' అని జైస్వాల్ 'ఎక్స్'లో పేర్కొన్నాడు.డిసెంబర్ 24 నుంచి విజయ్ హజారే ట్రోఫీ ప్రారంభం కానుంది. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా యశస్వి జైస్వాల్ ప్రారంభంలో కొన్ని మ్యాచులకు గైర్హాజరయ్యే అవకాశం ఉంది. అలాగే జనవరి 11 నుంచి న్యూజిలాండ్ జట్టు భారత్‌లో పర్యటించనుంది. ఇందులో భాగంగా మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. ఇటీవల టీమిండియా–దక్షిణాఫ్రికా మధ్య విశాఖపట్నం వేదికగా జరిగిన మూడో వన్డేలో అతడు సెంచరీతో సత్తా చాటాడు. ఈ నేపథ్యంలో న్యూజిలాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌లోనూ అతడికి జట్టులో చోటు దక్కే ఛాన్స్ ఉంది.

# ఆ టికెట్లపై క్లారిటీ ఇచ్చిన ఇండియన్ రైల్వే





ప్రయాణికులు రిజర్వ్ చేయని రైలు టిక్కెట్ల ముద్రిత కాపీని తప్పనిసరిగా తీసుకెళ్లాలని ఎటువంటి సూచన జారీ చేయలేదని భారత రైల్వే శుక్రవా రం స్పష్టం చేసింది. ప్రస్తుత నిబంధనలలో మార్పును సూచించిన కొన్ని మీడియా నివేదికలకుపై రైల్వే స్పందించింది. ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో బుక్ చేసుకున్నా, అన్‌రిజర్వ్డ్ టిక్కెట్లను బుక్ చేసుకుని, భౌతికంగా ప్రింట్ తీసుకున్న ప్రయాణీకులు, ప్రస్తుత నిబంధనల ప్రకారం, ప్రయాణ సమయంలో ఆ టికెట్‌ను తీసుకెళ్లాల్సి ఉంటుందని రైల్వేలు అధికారిక వివరణలో పేర్కొన్నాయి. అయితే అన్‌రిజర్వ్డ్ టిక్కెట్లు డిజిటల్‌గా బుక్ చేసుకున్నప్పుడు, భౌతికంగా ప్రింట్ తీసుకోని సందర్భాలలో ప్రయాణికులు ధృవీకరణ ప్రయోజనాల కోసం డిజిటల్ టికెట్‌ను బుక్ చేసుకున్న అదే మొబైల్ పరికరంలో చూపించడానికి అనుమతి ఉంది.టీటీఈలు ఇకపై మొబైల్ ఫోన్లలో టిక్కెట్లు అంగీకరించరని సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రైల్వేలు ఆ వాదనను తోసిపుచ్చాయి. అంతేకాకుండా రిజర్వేషన్ చార్టులను తయారు చేసే సమయంలో కూడా రైల్వేలు మార్పులు చేశాయిచార్ట్ ఎప్పుడు తయారు అవుతుందిరైలు బయలుదేరడానికి 4 గంటల ముందు రైలు మొదటి చార్ట్ తయారు అవుతుంది.రెండవ, చివరి చార్ట్ రైలు బయలుదేరడానికి అరగంట ముందు తయారు చేస్తారు.మొదటి చార్ట్ తర్వాత ఖాళీగా ఉన్న సీట్లు రెండవ చార్ట్‌లోని వేచి ఉన్న, ప్రయాణికులకు కేటాయిస్తారు.చివరి నిమిషంలో రద్దు చేసుకున్న సందర్భంలో ఖాళీగా ఉన్న సీట్లను నేరుగా వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నవారికి బదిలీ చేస్తారు. దీనివల్ల సీటు కన్ఫర్మ్ అయ్యే అవకాశాలు పెరుగుతాయి.రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో భారతీయ రైల్వేలలో బుక్ చేయబడిన అన్ని రిజర్వ్డ్ టిక్కెట్లలో ఇప్పుడు 87% ఇ-టిక్కెట్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవలి సంవత్సరాలలో ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ అపారమైన ప్రజాదరణను ఇది స్పష్టంగా ప్రదర్శిస్తుంది. ప్రాసెసింగ్ సౌలభ్యం, వేగవంతమైన సేవ కారణంగా చాలా మంది ప్రయాణికులు ఇప్పుడు రైల్వే స్టేషన్ కౌంటర్లలో లైన్‌లో వేచి ఉండటం కంటే ఆన్‌లైన్‌లో టిక్కెట్లు బుక్ చేసుకోవడానికి ఇష్టపడతారు

# 4 రోజులుగా పెరుగుతున్న పతంజలి ఫుడ్స్ షేర్లు ఇన్వెస్టర్లకు రూ.3900 కోట్ల లాభం




పతంజలి ఫుడ్స్ షేర్లు తిరిగి మునుపటి ఊపును పొందినట్లు కనిపిస్తోంది. డిసెంబర్ 15 నుండి కంపెనీ షేర్లు దాదాపు 7% లాభపడ్డాయి. దీని వలన పెట్టుబడిదారులకు దాదాపు రూ.3,900 కోట్ల లాభాలు వచ్చాయి. ముఖ్యంగా ఈ పెరుగుదల మరోసారి కంపెనీ విలువను రూ.61,000 కోట్లకు పెంచింది. ఈరోజు శుక్రవారం ట్రేడింగ్ సెషన్‌లో పతంజలి ఫుడ్స్ షేర్లు 2.75% వరకు పెరిగాయి. పతంజలి ఫుడ్స్ గురించి స్టాక్ మార్కెట్ డేటా ఏం చెబుతుందో తెలుసుకుందాం.షేర్లలో పెరుగుదల:వారంలోని చివరి ట్రేడింగ్ రోజున పతంజలి షేర్లు గణనీయమైన పెరుగుదలను చూస్తున్నాయి. మధ్యాహ్నం 12:50 గంటలకు కంపెనీ షేర్లు 1.20 శాతం పెరిగి రూ.558.30 వద్ద ట్రేడవుతున్నాయి. ట్రేడింగ్ సెషన్‌లో కంపెనీ షేర్లు 2.75 శాతం పెరిగి రూ.566.85కి చేరుకున్నాయి. కంపెనీ షేర్లు రూ.555.65 వద్ద ప్రారంభమయ్యాయి. అయితే అంతకుముందు రోజు అవి రూ.551.70 వద్ద ముగిశాయి. శుక్రవారం కంపెనీ షేర్లు 52 వారాల కనిష్ట స్థాయి నుండి 13 శాతానికి పైగా పెరిగాయి. ఈ వారం ప్రారంభంలో కంపెనీ షేర్లు గతంలో రూ.500 వద్ద 52 వారాల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. దీని తరువాత కంపెనీ షేర్లు గణనీయమైన పెరుగుదలను చూశాయి.వరుసగా 4 రోజుల్లో..కంపెనీ షేర్లు వరుసగా నాలుగు రోజులుగా పెరుగుతూనే ఉన్నాయి. డిసెంబర్ 15వ తేదీ సోమవారం నుండి కంపెనీ షేర్లు క్రమంగా పెరుగుతున్నాయి. డేటా ప్రకారం.. కంపెనీ షేర్లు డిసెంబర్ 15వ తేదీన రూ.531.20 వద్ద ముగిశాయి. డిసెంబర్ 19న రూ.566.85కి పెరిగాయి. అంటే కంపెనీ షేర్లు దాదాపు 7 శాతం లాభపడ్డాయి. అయితే ఒక నెలలో కంపెనీ షేర్లు 4 శాతానికి పైగా పడిపోయాయి. గత ఆరు నెలల్లో కంపెనీ షేర్లు 2 శాతానికి పైగా పెరిగాయి. గత ఐదు సంవత్సరాలలో కంపెనీ దాదాపు 61 శాతం పెట్టుబడిదారులకు తిరిగి ఇచ్చింది.వరుసగా నాలుగు రోజులు లాభాలు నమోదు చేయడంతో కంపెనీ వాల్యుయేషన్ గణనీయంగా పెరిగింది. డిసెంబర్ 15న కంపెనీ వాల్యుయేషన్ రూ.57,785.44 కోట్లుగా ఉందని, డిసెంబర్ 19న ట్రేడింగ్ సెషన్‌లో రూ.61,663.54 కోట్లకు చేరుకుందని డేటా చూపిస్తుంది. అంటే ఈ కాలంలో కంపెనీ వాల్యుయేషన్ లేదా పెట్టుబడిదారుల లాభాలు రూ.3,878.1 కోట్లు పెరిగాయి. కంపెనీ క్రమంగా పెరుగుతోంది. రాబోయే రోజుల్లో కంపెనీ షేర్లు మరిన్ని లాభాలను చూడవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

# భారీగా తగ్గిన, బంగారం, వెండి ధరలు




దేశీయ డిమాండ్ నుండి ప్రపంచ ఉద్రిక్తతలు, ఇతర అంశాల వరకు అనేక ప్రధాన కారణాలు వెలుగులోకి వచ్చాయి. వెండి ధరల పెరుగుదలకు పారిశ్రామిక డిమాండ్ ప్రధాన కారణమని నమ్ముతారు. సౌర ఫలకాలు, ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీకండక్టర్లు, గ్రీన్..ప్రతి రోజు బంగారం ధరల్లో మార్పుచేర్పులు కొనసాగుతూనే ఉన్నాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు అంతకు రెట్టింపు ధర పెరుగుతోంది. మన భారతీయ సాంప్రదాయంలో మహిళలు బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. ప్రస్తుతం సామాన్యుడు గ్రాము బంగారం కొనాలంటేనే భయపడే రోజులు వచ్చాయి. ఇప్పుడు పది గ్రాముల బంగారం కొనాలంటేనే లక్షా 35 వేల వరకు చెల్లించుకోవాల్సిందే. %+శీశ్రీ్ఐ, ాఱశ్రీజవతీ్రాతీఱఎవం%: ప్రతి రోజు బంగారం ధరల్లో మార్పుచేర్పులు కొనసాగుతూనే ఉన్నాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు అంతకు రెట్టింపు ధర పెరుగుతోంది. మన భారతీయ సాంప్రదాయంలో మహిళలు బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. ప్రస్తుతం సామాన్యుడు గ్రాము బంగారం కొనాలంటేనే భయపడే రోజులు వచ్చాయి. ఇప్పుడు పది గ్రాముల బంగారం కొనాలంటేనే లక్షా 35 వేల వరకు చెల్లించుకోవాల్సిందే.అయితే ప్రతి రోజు ఉదయం 10 గంటల సమయంలో బంగారం ధరలు అప్‌డేట్ అవుతుంటాయి. ఈ సమయంలో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ప్రస్తుతం శుక్రవారం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై 660 రూపాయల వరకు తగ్గింది. దీంతో ఇప్పుడు తులం ధర రూ.1,34,180 వద్ద ట్రేడవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,23,000 వద్ద కొనసాగుతోంది.అయితే ప్రతి రోజు ఉదయం 10 గంటల సమయంలో బంగారం ధరలు అప్‌డేట్ అవుతుంటాయి. ఈ సమయంలో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ప్రస్తుతం శుక్రవారం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై 660 రూపాయల వరకు తగ్గింది. దీంతో ఇప్పుడు తులం ధర రూ.1,34,180 వద్ద ట్రేడవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,23,000 వద్ద కొనసాగుతోంది.ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ మొదలైంది. అందుకే చాలా మంది బంగారం, వెండి కొనుగోలులో బిజీగా ఉన్నారు. చాలా మంది వ్యక్తిగత ఉపయోగం కోసం, వారి భవిష్యత్తు కోసం కూడా బంగారం, వెండిని కొనుగోలు చేస్తారు. మీరు కూడా ఇలాంటిదే ఆలోచిస్తుంటే, కొనుగోలు చేసే ముందు బంగారం, వెండి ధరలను ఖచ్చితంగా తనిఖీ చేయాలి.ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ మొదలైంది. అందుకే చాలా మంది బంగారం, వెండి కొనుగోలులో బిజీగా ఉన్నారు. చాలా మంది వ్యక్తిగత ఉపయోగం కోసం, వారి భవిష్యత్తు కోసం కూడా బంగారం, వెండిని కొనుగోలు చేస్తారు. మీరు కూడా ఇలాంటిదే ఆలోచిస్తుంటే, కొనుగోలు చేసే ముందు బంగారం, వెండి ధరలను ఖచ్చితంగా తనిఖీ చేయాలి. ఇక వెండి ధరల్లో ఈ గణనీయమైన పెరుగుదల కొనసాగుతోంది. వెండి కూడా ఏ మాత్రం తగ్గకుండా పరుగులు పెడుతోంది. అయితే ప్రస్తుతం మాత్రం కిలో వెండిపై ఏకంగా రూ.2000 వరకు దిగి వచ్చింది. ప్రస్తుతం కిలోతగ్గకుండా పరుగులు పెడుతోంది. అయితే ప్రస్తుతం మాత్రం కిలో వెండిపై ఏకంగా రూ.2000 వరకు దిగి వచ్చింది. కిలో వెండి ధర రూ.2,21,000 వద్ద కొనసాగుతోంది. దేశీయ డిమాండ్ నుండి ప్రపంచ ఉద్రిక్తతలు, ఇతర అంశాల వరకు అనేక ప్రధాన కారణాలు వెలుగులోకి వచ్చాయి. వెండి ధరల పెరుగుదలకు పారిశ్రామిక డిమాండ్ ప్రధాన కారణమని నమ్ముతారు. సౌర ఫలకాలు, ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీకండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాలలో వెండికి బలమైన డిమాండ్ దాని నిరంతర పెరుగుదలకు దారితీసింది. ఇక హైదరాబాద్, చెన్నై, కేరళ ప్రాంతాల్లో అయితే ధర భారీగా ఉంది. ఇక్కడ కిలో వెండి ధర రూ.2,21,000 వద్ద కొనసాగుతోంది. దేశీయ డిమాండ్ నుండి ప్రపంచ ఉద్రిక్తతలు, ఇతర అంశాల వరకు అనేక ప్రధాన కారణాలు వెలుగులోకి వచ్చాయి. వెండి ధరల పెరుగుదలకు పారిశ్రామిక డిమాండ్ ప్రధాన కారణమని నమ్ముతారు. సౌర ఫలకాలు, ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీకండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాలలో వెండికి బలమైన డిమాండ్ దాని నిరంతర పెరుగుదలకు దారితీసింది.

# ఈ మాస్ కా బాప్ ఎవరో గుర్తుపట్టారా



అయన పేరే ఓ సెన్సేషన్, ఆయనకు ఉండే క్రేజ్ నెక్స్ట్ లెవల్.. స్టార్ హీరో కాకపోయినా%% ఆ రేంజ్ లో పాపులర్ అయ్యాడు ఆ నటుడు. పలు రకాల వైవిధ్యమైన పాత్రలు చేసి ప్రేక్షకుల మెప్పు పొందాడు. విభిన్నమైన కథలతో సినిమాలు చేసి విశేషంగా ఆకట్టుకున్నాడు. నిన్నటి వరకు కడుపుబ్బా నవ్వించిన ఆయన ఇక ఇప్పుడు రూటు మార్చి.. మాస్ లుక్ లో భయపెట్టడానికి వస్తున్నాడు. ఇంతకూ పై ఫొటోలో ఉన్న మోస్ట్ ఫెమస్ యాక్టర్ ఎవరో గుర్తుపట్టారా.? చాలా మంది ఆయన ఎవరో కనిపెట్టలేక పోవచ్చు.. కష్టపడకండి మీ కోసం మేమే ఆయన ఎవరో రివీల్ చేస్తాం.. ? పేరు చెప్పగానే షాక్ అయ్యి షేక్ అవుతారు జాగ్రత్త..సినిమాలు తక్కువే కానీ క్రేజ్ మాత్రం ఫుల్.. మరీ అంత క్యూట్ గా ఉంది ఏంది మావ..!పై ఫొటోలో మాస్ కా బాప్ లుక్ లో అదరగొట్టింది మరెవరో కాదు బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు . హీరో అంటే హ్యాండ్సమ్‌గా ఉండాలి, మంచి బాడీ ఉండాలి, డాన్స్ స్కిల్స్ ఉండాలి అని అనుకుంటారు. కానీ అలాంటివి ఏమీ లేకుండా హిట్స్ అందుకొని టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారిపోయాడు సంపూర్ణేష్ బాబు. హృదయకాలేయం సినిమాతో హీరోగా ఇండస్ట్రీకి పరిచయం అయ్యాడు సంపూర్ణేష్. సోషల్ మీడియా ద్వారా సంపూర్ణేష్ బాబు మంచి క్రేజ్ తెచ్చుకున్నాడు. ఇక హృదయకాలేయం అనే సినిమాతో హీరోగా పరిచయం అయ్యాడు. ఈ సెటైరికల్ మూవీలో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు.ఇండస్ట్రీలో తోప్ హీరోయిన్.. ఎఫైర్స్‌కు కొదవే లేదు.ఇండస్ట్రీలో తోప్ హీరోయిన్.. ఎఫైర్స్‌కు కొదవే లేదు.. కట్ చేస్తే 50ఏళ్ల వయసులోనూ సింగిల్ఆతర్వాత కొబ్బరిమట్ట , సింగం 123 లాంటి సినిమాల్లో మెప్పించారు. అలాగే కొన్ని సినిమాల్లో గెస్ట్ రోల్స్ లోనూ నటించి మెప్పించాడు సంపూర్ణేష్. ఇక ఇప్పుడు రూటు మార్చి మాస్ అవతార్ లో దర్శనమిచారు. కొంతకాలంగా సంపూర్ణేష్ బాబు సినిమాలకు దూరంగా ఉంటున్నారు. ఇక ఇప్పుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నాని నటిస్తున్న ప్యారడైజ్ సినిమాలో కీలక పాత్రలో కనిపించనున్నారు. కాగా తాజాగా ఆయన లుక్ ను రిలీజ్ చేశారు మేకర్స్.. ఇక పై సంపూర్ణేష్ బాబు కామెడీ నటుడు కాదు అంటూ సోషల్ మీడియాలో ఆయన లుక్ ను రిలీజ్ చేశారు. ఈ లుక్ అదిరిపోయింది. సంపూని సరికొత్త లుక్ లోనే కాదు నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలో చూపించనున్నాడు దర్శకుడు శ్రీకాంత్. అలాగే ఈ సినిమాలో మోహన్ బాబు కూడా నటిస్తున్నారు.

# ఆరుగురు హీరోలు రిజెక్ట్ చేశారు రికార్డ్ క్రియేట్ చేసిన బాలకృష్ణ



నందమూరి నటసింహం బాలకృష్ణ గురించి చెప్పక్కర్లేదు. కథల ఎంపికలో ఆయన తీసుకునే జాగ్రత్తల గురించి తెలిసిందే. కథ నచ్చితే ఎలాంటి రిస్క్ చేయడానికైనా రెడీగా ఉంటారు. ఇప్పటివరకు ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్నారు. అయితే బాలయ్య కెరీర్ లో ఓ సినిమా మాత్రం చాలా ప్రత్యేకం. 1984లో వచ్చిన ఆ మూవీ అప్పట్లో భారీ విజయాన్ని అందుకుంది. అంతేకాదు.. అప్పట్లో ఆ సినిమాను దాదాపు ఆరుగురు హీరోలు రిజెక్ట్ చేశారట. మెగాస్టార్ చిరంజీవి, కృష్ణ, శోభన్ బాబు, కృష్ణం రాజుతోపాటు మరికొందరు హీరోలు సైతం ఈ స్టోరీని వదులుకున్నారట. మొత్తం ఆరుగురు హీరోలు రిజెక్ట్ చేసినా బాలయ్య మాత్రం కథ నచ్చడంతో ఆ సినిమాలో నటించి విజయాన్ని అందుకున్నారు.డైరెక్టర్ కె. మురళీమోహనరావు దర్శకత్వం వహించిన ఆ సినిమాను సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మించారు. ఈ సినిమా బాలయ్య కెరీర్ మలుపు తిప్పింది. అదే కథానాయకుడు. ఈ మూవీ బాలయ్య కెరీర్ లోనే మెమరబుల్ మూవీగా నిలిచింది. 1984లో విడుదలైన ఈ మూవీలో బాలయ్య జోడిగా విజయశాంతి నటించారు. అలాగే అల్లు రామలింగయ్య, చంద్రమోహన్, సీనియర్ నటి శారద కీలకపాత్రలు పోషించారు. అప్పట్లో ఈ మూవీ భారీ విజయాన్ని సాధించింది.ఇదెలా ఉంటే.. ఇటీవలే అఖండ 2 సినిమాతో మరో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు బాలయ్య. డైరెక్టర్ బోయపాటి శ్రీను తెరకెక్కించిన ఈ మూవీ డిసెంబర్ 12న విడుదలైంది. ప్రస్తుతం ఈ మూవీకి అడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది.



# ఇండస్ట్రీలో ఆయనే నాకు గురువు ఆసక్తికర విషయం చెప్పిన సమంత

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇవ్వడానికి రెడీగా ఉంది. ఇటీవలే ఈ అమ్మడు పెళ్లి చేసుకుంది. ఏ మాయ చేశావే సినిమాతో ఇండస్ట్రీలోకి పరిచయం అయ్యింది సమంత. ఆ తర్వాత తక్కువ సమయంలోనే ఈ చిన్నది స్టార్‌గా మారిపోయింది. దాదాపు అందరు స్టార్ హీరోల సినిమాల్లో నటించి మెప్పించింది. తెలుగు, తమిళ్ భాషల్లో సూపర్ హిట్ సినిమాల్లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ సమంత, నాగ చైతన్యను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత మనస్పర్థల కారణంగా విడిపోయారు. ఇక విడిపోయిన తర్వాత సమంత, నాగ చైతన్య ఎవరి లైఫ్‌లో వారు బిజీగా ఉన్నారు. ఇదిలా ఉంటే సమంత మాయోసైటిస్ కారణంగా ఏడాది పాటు సినిమాలకు బ్రేక్ తీసుకుంది. ఇక ఇప్పుడు తిరిగి సినిమాల్లో నటించడానికి రెడీ అవుతుంది.సమంత, నాగ చైతన్యను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత మనస్పర్థల కారణంగా విడిపోయారు. ఇక విడిపోయిన తర్వాత సమంత, నాగ చైతన్య ఎవరి లైఫ్‌లో వారు బిజీగా ఉన్నారు. ఇదిలా ఉంటే సమంత మాయోసైటిస్ కారణంగా ఏడాది పాటు సినిమాలకు బ్రేక్ తీసుకుంది. ఇక ఇప్పుడు తిరిగి సినిమాల్లో నటించడానికి రెడీ అవుతుంది.ఇదిలా ఉంటే సమంత గతంలో చేసిన కొన్ని కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. టాలీవుడ్ లో తనకు ఓ స్టార్ హీరో గురువు అని తెలిపింది సామ్. టాలీవుడ్ లో సమంత చాలా మంది స్టార్ హీరోల సరసన నటించింది. మహేష్ బాబు, ఎన్టీఆర్, అల్లు అర్జున్ ఇలా చాలా మంది స్టార్ హీరోలతో నటించింది. అలాగే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌తోనూ సినిమా చేసింది సమంతఇదిలా ఉంటే సమంత గతంలో చేసిన కొన్ని కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. టాలీవుడ్ లో తనకు ఓ స్టార్ హీరో గురువు అని తెలిపింది సామ్. టాలీవుడ్ లో సమంత చాలా మంది స్టార్ హీరోల సరసన నటించింది. మహేష్ బాబు, ఎన్టీఆర్, అల్లు అర్జున్ ఇలా చాలా మంది స్టార్ హీరోలతో నటించింది. అలాగే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌తోనూ సినిమా చేసింది సమంత.పవన్ కళ్యాణ్ తో అత్తారింటికి దారేది సినిమా చేసింది. త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమాలో పవన్ కు జోడీగా సామ్ నటించి మెప్పించింది. అలాగే గతంలో ఓ ఇంటర్వ్యూలో సమంత మాట్లాడుతూ.. ఈ చిత్రంలో పవన్ తో మంచి సాన్నిహిత్యం ఏర్పడిందని సమంత తెలిపింది. అలాగే షూటింగ్ సమయంలో తీసిన ఓ ఫోటో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది.పవన్ కళ్యాణ్ తో అత్తారింటికి దారేది సినిమా చేసింది. త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమాలో పవన్ కు జోడీగా సామ్ నటించి మెప్పించింది. పవన్ నా గురువుగారు అని చెప్పింది. స్విట్జర్లాండ్ లో షూటింగ్ జరుగుతున్నప్పుడు సరదాగా తీసిన ఫోటో అది అని.. పవన్ కళ్యాణ్ నటుడు కాకపోయి ఉంటే నాకు గురువుగా ఉండమని కోరేదాన్ని అంటూ సమంత తెలిపింది. అలాగే ఆయన ఎవరినైనా తిట్టాలంటే కూడా చాలా మర్యాదగా తిట్టే వారని సమంత చెప్పుకొచ్చింది. ఇప్పుడు ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.ఆ ఫొటోలో సమంతను పవన్ ఆశీర్వదిస్తూ కనిపించారు. దీని గురించి సమంత మాట్లాడుతూ.. పవన్ నా గురువుగారు అని చెప్పింది. స్విట్జర్లాండ్ లో షూటింగ్ జరుగుతున్నప్పుడు సరదాగా తీసిన ఫోటో అది అని.. పవన్ కళ్యాణ్ నటుడు కాకపోయి ఉంటే నాకు గురువుగా ఉండమని కోరేదాన్ని అంటూ సమంత తెలిపింది. అలాగే ఆయన ఎవరినైనా తిట్టాలంటే కూడా చాలా మర్యాదగా తిట్టే వారని సమంత చెప్పుకొచ్చింది. ౖరల్ గా మారాయి.ఆ ఫొటోలో సమంతను పవన్ ఆశీర్వదిస్తూ కనిపించారు. దీని గురించి సమంత మాట్లాడుతూ..






# ఎవరు గెలిచినా కాసుల వర్షమే

గత మూడు నెలలుగా బుల్లితెర ప్రేక్షకులను అమితంగా అలరిస్తోన్న బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 ఇప్పుడు తది అంకానికి చేరుకుంది. ఇప్పటివరకు ఎన్నో ట్విస్టులు, ఆసక్తికరమైన టాస్కులతో సాగిన ఈ షోకు మరో రెండు రోజుల్లో ఎండ్ కార్డ్ పడనుంది. ఆదివారం 9 (డిసెంబర్ 21) జరగనున్న బిగ్ బాస్ గ్రాండ్ ఫినాలేకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈసారి బిగ్ బాస్ టైటిల్ కోసం ఐదుగురు పోటీ పడనున్నారు. కళ్యాణ్, ఇమ్మాన్యుయేల్, డీమన్ పవన్‌గా పిలవబడే పవన్, సంజన గల్రానీ, తనుజ వీరిలో ఎవరు ఒకరు ఈసారి విజేతగా నిలవనున్నారు. పేరుకు ఐదుగురు ఉన్నా టైటిల్ రేసు తనూజ, కల్యాణ్ ల మధ్యనే ఉంది. వీరిలో ఎవరో ఒకరు ఈసారి బిగ్ బాస్ కప్పు అందుకోనున్నారు. కాగా ఈసారి కూడా బిగ్ బాస్ విన్నర్ నూ కాసుల వర్షం కురవనుంది. బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 ప్రైజ్ మనీ గురించి ఇప్పటికే హోస్ట్ నాగార్జున ఒక ప్రకటన ఇచ్చారు. ఈసారి కూడా విజేతలకు రూ.50 లక్షల ప్రైజ్ మనీ అందుతుందని క్లారిటీ ఇచ్చారు. దీంతో పాటు బిగ్ బాస్ హౌస్‌లో ఉన్న రోజులకు అనుగుణంగా కంటెస్టెంట్స్‌కు రెమ్యునరేషన్ కూడా ఉంటుంది. అంటే విన్నర్‌కు ఈ రెండు కలిపి భారీ మొత్తమే అందుతుందన్నమాట.బిగ్ బాస్ విజేతలకు ప్రైజ్ మనీ, రెమ్యునరేషన్ తో పాటు స్పాన్సర్స్ కంపెనీల నుంచి అదనపు బహుమతులు కూడా వస్తాయి. కారు, ప్లాట్, బంగారు ఆభరణాలు లాంటి వాటిని కానుకలుగా ఇస్తారు. గత సీజన్ల విజేతలకు కూడా ఇలాంటి స్పాన్సర్స్ బహమతులు భారీగా అందాయి. కాబట్టి బిగ్ బాస్ టైటిల్ ఎవరు గెలిచానా వారిపై మాత్రం కనక వర్షం కురుస్తుందని చెప్పవచ్చు.52 ఏళ్ల వయసులో సిక్స్ ప్యాక్ బాడీతో టాలీవుడ్ హీరో.. ఫొటోస్ వైరల్గాగా బిగ్ బాస్ గ్రాండ్ ఫినాలేక సంబంధించి కంటెస్టెంట్లకు ఒక బంపరాఫర్ కూడా ఉంటుంది. గ్రాండ్ ఫినాలేకు ముందు బిగ్ బాస్ టైటిల్ వదులుకుని బయటకు వెళ్లే కంటెస్టెంట్స్కు భారీ మొత్తాన్ని ఆఫర్ చేస్తారు. ఇది కొన్ని సార్లు రూ.40 లక్షల వరకూ ఉంటుంది. అయితే కొందరు ఈ ఆఫర్‌ను తీసుకుంటారు, మరికొందరు బిగ్ బాస్ టైటిల్ కోసమే పోరాడతారు.

# భర్త మహాశయుడి సమస్య



రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. అషికా రంగనాథ్, డింపుల్ హయాతి కథానాయికలుగా నటిస్తున్నారు. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకురానుంది. బుధవారం టీజర్‌ను విడుదల చేశారు.ఆద్యంతం హాస్యప్రధానంగా ఫ్యామిలీ డ్రామా నేపథ్యంలో టీజర్ ఆకట్టుకుంది. రవితేజ తన సమస్యని ఓ సైకాలజిస్ట్‌కు చెప్పుకోవడం, అతను ఇచ్చే సలహాలు, వాటి చుట్టూ పండే వినోదంతో టీజర్ సాగింది. వెన్నెల కిషోర్, మురళీధర్ గౌడ్, సత్య పాత్రలు వినోదాన్ని పంచాయి. రవితేజ తనదైన శైలి కామెడీతో మెప్పించారు. ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, రచన–దర్శకత్వం: కిషోర్ తిరుమల.

# మట్టి మనుషుల కథతో దండోరా

గ్రామీణ నేపథ్యంలో సాగే సందేశాత్మక చిత్రాలకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడతారన్న విషయం తెలిసిందే. తాజాగా అదే కోవలో తెలంగాణ సంస్కృతి, సామాజిక అంశాల కలబోతగా వస్తున్న చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నైజాం ఏరియాలో విడుదల చేస్తుండటం సినిమాపై మరింత అంచనాలను పెంచింది. విదేశాల్లో కూడా ఈ సినిమా భారీ ఎత్తున విడుదల కానుంది. సుమారు 200కు పైగా థియేటర్లలో ప్రదర్శితం కాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి, ఈ నెల 23నే అక్కడ ప్రీమియర్స్ పడనున్నాయి. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా వారం కూడా లేకపోవడంతో తాజాగా ట్రైలర్ విడుదల చేసింది చిత్రయూనిట్.గ్రామాల్లో ఇంకా కులం అడ్డుగోడలు తొలగిపోలేదని ఈ ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. ప్రారంభంలోనే ఊరి బయట శవాన్ని మోసుకెళ్తున్న దృశ్యాలు, "మన చావు పుట్టుకలన్నీ ఈ ఊరి బయట రాసిండ్రా ఆ దేవుడు.." అనే డైలాగ్ ఈ సినిమాలో ఉన్న సామాజిక కోణాన్ని ఎత్తి చూపుతోంది. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మానికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందుమాధవి, రాధ్య, అదితి భావరాజు వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. మార్క్ కె. రాబిన్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. తెలంగాణ మట్టి వాసనతో కూడిన కథలను ఇష్టపడే వారికి 'దండోరా' ఒక మంచి అనుభూతిని ఇస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.




Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com